


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 322, పేజీలు - 08

సోమవారం, ఏప్రిల్ 14, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

కాల్పులు విరమించి
## శాంతి నెలకొల్పాలి
- మోదీ, అమిత్ షాలకు లేఖ ద్వారా రిక్వెస్ట్

2లో..



## ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదానికి 50 రోజులు
- రెస్క్యూ ఆపరేషన్ ఎంత వరకు వచ్చింది?

2లో..



# కేసీఆర్ రాజకీయ గేమ్ ప్లాన్

## - అదను కోసం ఎదురు చూపు



**తెలంగాణ రాజకీయాల్లో కలం చేతబట్టిన నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్). రెండు దశాబ్దాల అనుభవంతో, రెండుసార్లు ముఖ్యమంత్రిగా తెలంగాణను నడిపించిన ఈ బీఆర్ఎస్ అధినేత రాజకీయ వ్యూహాల్లో మాస్టర్. అయితే, ఇప్పుడు ఆయన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో నిశ్శబ్దంగా ఉన్నారు. అంటే రాజకీయాల నుండి దూరమయ్యారని కాదు, సరైన సమయం కోసం వేచి ఉన్నారు.**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేసీఆర్‌కు రాజకీయాలు అనగా చెరువులో చేపలకు ఈత నేర్పడం వంటిది. అంత సహజం, అంత సులభం! తెలంగాణ ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించి, రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఆయన, 2014 నుంచి2023 వరకు తెలంగాణను ముఖ్యమంత్రిగా నడిపించారు. అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లారు. అలాంటి నాయకుడికి ఎప్పుడు, ఎలా రాజకీయం చేయాలో బాగా తెలుసు. అందుకే ఇప్పుడు ఆయన జనంలోకి రాకుండా, నీడలో నిశ్శబ్దంగా తన వ్యూహాలను రచిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

### కాంగ్రెస్‌పై అసంతృప్తి పెరుగుతోందా.?

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచాయి. ఇంకా నాలుగేళ్లకు పైగా అధికారం వారి చేతిలోనే ఉంది. అయితే, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ కొంత వెనుకబడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని పథకాలు అమలైనప్పటికీ, ఇంకా చాలా హామీలు నెరవేరాల్సి ఉంది. అంతేకాదు, కాంగ్రెస్‌లో అంతర్గత గ్రూప్ రాజకీయాలు, నాయకుల మధ్య సమన్వయ లోపం కూడా బయటకు కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితులను కేసీఆర్ దూరం నుండి గమనిస్తున్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పట్ల అసంతృప్తి క్రమంగా పెరుగుతుందని, అది తమకు రాజకీయంగా లాభిస్తుందని ఆయన ఆశిస్తున్నారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ పాలన "పక్వానికి" చేరే వరకు వేచి చూడాలని కేసీఆర్ భావిస్తున్నారట.

### సరైన సమయం కోసం..

ఇప్పుడే జనంలోకి వెళ్లి కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉండదని కేసీఆర్

2లో..

## ఉగ్ర కుట్ర సరిహద్దులు దాటింది
- దేశంలోని పలు నగరాలు టార్గెట్

2లో..



## ఓల్డ్ సిటీలో మెట్రో పనులు వేగవంతం
- రూ.212 కోట్ల నష్టపరిహారం పంపిణీ

2లో..



# ఒకే తప్పును మళ్లీ చేయవద్దు

## - కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి వంటి మోసగాడిని నమ్మి తీవ్రంగా నష్టపోయారని, రాష్ట్రం ఇప్పుడు చిప్ప చేతికి తీసుకున్నట్లుగా తయారైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మల్కాజిగిరిలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు.

### అబద్ధపు హామీలతో ప్రజల జీవితాలు ఛిద్రం

రేవంత్ రెడ్డి ఇచ్చిన అవాస్తవ వాగ్దానాలు, కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రజల జీవితాలను సంక్షోభంలోకి నెట్టాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఒక్కసారి మోసపోతే మోసగాడి తప్పు,

2లో..

## జానారెడ్డి ధృతరాష్ట్రుడిలా వ్యవహరిస్తున్నారు
- నాకు మంత్రి పదవి రాకుండా అడ్డుపడుతున్నారు
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన ఆరోపణలు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత పార్టీ నేతలపై సంచలన కామెంట్స్ చేశారు. మంత్రి పదవిపై ఆశలు


2లో..

# అమరావతి భూములపై అనూహ్య నిర్ణయం

## - కొత్త ప్రాజెక్టుపైన నిపుణుల నుంచి నివేదికలు కోరిన ప్రభుత్వం

**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాజధాని అమరావతి కేంద్రంగా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతిలో పనులు తిరిగి ప్రారంభం అవుతున్నాయి. ప్రపంచ బ్యాంకు రుణం తొలి విడత నిధులు విడుదల అయ్యాయి. అమరావతి పనుల రీ లాంచ్ కోసం ప్రధాని మోదీని ఆహ్వానిస్తున్నారు. ఈ నెలలోనే ఈ కార్యక్రమం నిర్వహించాలని భావిస్తోంది. ఇదే సమయంలో అమరావతిలో కొత్త ప్రాజెక్టు పైన నిపుణుల నుంచి నివేదికలు కోరుతోంది. కాగా, అమరావతిలో భూముల విషయంలో ప్రభుత్వం అనూహ్య నిర్ణయం

2లో..



## బాణసంచా ప్రమాదంపై
# సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

## - రూ. 15 లక్షల భారీ పరిహారం ప్రకటన
## - బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ

అమరావతి (ప్రశ్న న్యూస్) అనకాపల్లి జిల్లాలోని కోటబరట్ల మండలం కైలాస పట్నంలో జరిగిన అగ్నిపురమాదంలో మృతుల సంఖ్య 8 కి చేరింది. బాణాసంచా తయారీ కేంద్రంలో ఆదివారం ఒక్కసారిగా భారీ శబ్ధంతో పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి గోడలు కూలిపోయి, బాణాసంచా తయారు చేస్తున్న కార్మికుల మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఈ ప్రమాదంలో మొదట ఐదుగురు కార్మికులు చనిపోయారని

2లో..



## భూభారతి కనీసం
# 100 ఏళ్ల పాటు ఉంటుంది
- అత్యాధునికంగా భూభారతి
- ఎన్నికలకు భూభారతి రెఫరెండం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా మూడు మండలాల్లో అమలుచేయనున్న భూభారతి పోర్టల్పై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు భూభారతి పోర్టల్ సోమవారం జాతికి అంకితమివ్వనున్నట్లు తెలిపారు. సామాన్య రైతుకు కూడా అర్థమయ్యేలా భూభారతి పోర్టల్ ఉండాలని సీఎం అధికారులను ఆదేశించారు. భూభారతి కనీసం 100 ఏళ్ల పాటు ఉంటుందని ఆకాంక్షించారు.అత్యాధునికంగా భూభారతి వెబ్‌సైట్ ఉండాలని, భద్రతాపరమైన సమస్యలు రాకుండా పకడ్బందీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భూభారతి నిర్వహణను మంచి విశ్వసనీయత కల్గిన సంస్థకు అప్పగించాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీసీఎల్ఏ ప్రధాన కమిషనర్ నవీన్ మిత్తల్, సీఎం ఓఎస్డీ, రెవెన్యూశాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్ పాల్గొన్నారు.నేడు రోజున ముందుగా 3 మండలాల్లో పైలట్‌గా భూభారతి అమలు కానుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జూన్ 2 నాటికి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి అమలవుతుందని పేర్కొన్నారు. శాసనసభ ఎన్నికలకు భూభారతి రిఫరెండం అవుతుందని అన్నారు. మే నెల మొదటివారంలో గ్రామపరిపాలనాధికారుల నియామకం ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

## 365 రోజుల్లో వందపడకల ఆసుపత్రి
# ప్రజలకు అంకితం చేస్తా
- ఎర్రబాలెంలో 'మన ఇల్లు - మన లోకేశ్' కార్యక్రమం
- పాల్గొన్న మంత్రి నారా లోకేశ్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** మంగళగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలపడమే తన ధ్యేయమని రాష్ట్ర విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, రెండో కేబినెట్ సమావేశంలోనే మంగళగిరికి వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయించి, శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రానున్న 365 రోజుల్లో ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. ఆదివారం మధ్యాహ్నం మంగళగిరి నియోజకవర్గం ఎర్రబాలెంలో 'మన ఇల్లు - మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి డ్రైవర్స్ కాలనీ, సలాం సెంటర్, ఉండవల్లి సెంటర్, సీతానగరం, పద్మశాలి బజార్ ప్రాంతాలకు చెందిన 354 మందికి మంత్రి లోకేశ్ పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంగళగిరి అభివృద్ధికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని పునరుద్ఘాటించారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సహకారంతో ఎప్పుడూ లేని విధంగా 90 రోజుల్లోనే ఫైలును కేబినెట్ ముందుకు తీసుకువచ్చామని తెలిపారు. భూగర్భ డ్రైనేజీ, నీరు, గ్యాస్, విద్యుత్ ప్రాజెక్టులను జూన్ నెల

2లో..

## ఎస్సీ వర్గీకరణపై
# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

## - దేశంలోనే తొలి రాష్ట్రంగా రికార్డ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ తెలంగాణలో నేడు కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ జీఓను విడుదల చేయనుంది. దాంతో దేశంలోనే ఎస్సీ వర్గీకరణ అమలు కోసం జీఓ విడుదల చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ రికార్డ్ క్రియేట్ చేసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు

2లో..



ప్రజాప్రశ్న



# కాల్పులు విరమించి శాంతి నెలకొల్పాలి

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) గత కొంతకాలం నుంచి వరుసగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లలో ఎందరో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. అయితే ఇకనైనా కాల్పుల విరమణ, శాంతి చర్చలు చేపడితే మంచిదని శాంతి చర్చల కమిటీ భావిస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వము, కమ్యూనిస్టు పార్టీ అఫ్ ఇండియా – మావోయిస్టు పార్టి మధ్యన కాల్పుల విరమణ, శాంతి చర్చల కోసం జోక్యం చేసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాలకు లేఖలు రాసింది. ప్రధాని మోదీ, హెూం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకోవాల్సిన ఆవశ్యకత పేర్కొంటూ పీస్ డైలాగ్ కమిటీ అధ్యక్షుడు జస్టిస్ చంద్ర కుమార్ ఆదివారం నాడు ప్రధాని మోదీ, అమిత్ షాకు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

### శాంతి చర్చల కమిటీ రాసిన లేఖలో ఏముందంటే..

'మేము పీస్ డైలాగ్ కమిటీ బాధ్యులము. ఈ కమిటీ పౌర సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నది. సిపిఐ – (మావోయిస్టు) పార్టీ, కేంద్ర ప్రభుత్వము మధ్యన కాల్పుల విరమణ – శాంతి చర్చల స్థాపన కోసం ఏర్పాటు అయింది పీస్ డైలాగ్ కమిటీ. ఇరు పక్షాల మధ్య శాంతియుత చర్చలను సులభతరం చేయడంకోసం, కాల్పుల విరమణను ప్రోత్సహించడం, హింసను అంతం చేయడానికి స్థిరమైన పరిష్కారాలను కనుక్కోవడం, ఇరు పక్షాలకు సూచనలు చేయటం కమిటీ ముఖ్య ఉద్దేశం. ఈ కమిటీలో సమాజంలోని వివిధ వర్గాల నుండి న్యాయ కోవిదులు, ప్రొఫెసర్లు, డాక్టర్లు , మానవ హక్కుల నిపుణులు, జర్నలిస్టులు, ప్రజా నాయకులు భాగస్వాములుగా ఉన్నారు.మధ్య భారతదేశములో మావోయిస్టు పార్టీ సాయుధులకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయుధులకు మధ్య జరుగుతున్న హింసా విధానాలకు సామాన్య ప్రజలు, ఆదివాసీలు జీవించే హక్కును కోల్పోతున్నారు. నిత్యం ఆయా ప్రాంతాలలో నెత్తుటి మధ్యలోనే ప్రజలు జీవిస్తున్నారు అని పత్రికలలో వస్తున్న వార్తలు చూసి మేము కలవరపడుతున్నాం. ఇద్దరి హింసా విధానాల ఫలితముగా మహిళలు, పిల్లలు, యువత భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామాలు, గూడేలు వదిలి తరలివెళు తున్నారని వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వాలు, రాజ్యాంగములో చెప్పిన విధంగా సంక్షేమ రాజ్యము ఏర్పాటు చేయుటకు సరియైన, తగినటువంటి వాతావరణం రోజురోజుకూ సమాజంలో క్షీణిస్తోందని ఆందోళన చెందుతున్నాము.మావోయిస్టు పార్టీ గెరిల్లాలు, ప్రభుత్వ బలగాల మధ్య జరుగుతున్న ఘర్షణను నివారించడానికి కాల్పుల విరమణ – శాంతి చర్చలు ఒక్కటే మార్గం అని ప్రజాస్వామిక వాదులముగా భావిస్తున్నాము. ఇరు పక్షాల మధ్య జరుగుతున్న ఈ సాయుధ సంఘర్షణ దేశంలోని అనేక ప్రాంతాలలో అశాంతి, మరియు ప్రాణనష్టానికి కారణమవుతోంది. మహిళలు మానభంగాలకు గురవుతున్నారు. చిన్నపిల్లలు తల్లి తండ్రులను కోల్పోతున్నారు, గిరిజన సముదాయాలు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, పెద్దఎత్తున మానవ హక్కులకు విఘాతము కలుగుతున్నది, ఈ హింసా విధానాలు సమాజంలో సామరస్యాన్ని దెబ్బతీస్తూ, అభివృద్ధికి ఆటంకం కలుగుతున్నది.ఈ పరిస్థితుల దృష్ట్యా, భారత రాజ్యాంగం కల్పిస్తున్న సంక్షేమ రాజ్య స్థాపన కోసం మీరు వెంటనే జోక్యం చేసుకోవాలని, దేశంలో రగులుతున్న హింసను, వాటి పరిణామాలను, పరిస్థితులను చక్కపెట్టాలని కోరుతున్నాం. ఇరు పక్షాలు కాల్పుల విరమణకు పూనుకునే విధంగా, ఇరు పక్షాలు శాంతి చర్చల వైపు ప్రయాణించే వాతావరణాన్ని కల్పించుటకోసం, ఈ దేశ భవిష్యత్తు కోసం మీ జోక్యం తక్షణావసరం ఉందని మీరు భావించాలి. దీనికి మీరు సానుకూలముగా స్పందిస్తారని ఆశిస్తున్నాం' అని పీస్ డైలాగ్ కమిటీ లేఖలో పేర్కొంది.

### పీస్ డైలాగ్ కమిటీ

జస్టిస్ చంద్ర కుమార్ (అధ్యక్షుడు), కే. ప్రతాప్ రెడ్డి, బాల కిషన్ రావు, జయ వింధ్యాల, ప్రొ వినాయక్ రెడ్డి, ప్రొ అన్వర్ ఖాన్, ప్రొ హరగోపాల్, జంపన్న, సోమ రామమూర్తి, అజయ్ బాల్నే, దుర్గా ప్రసాద్, డా. తిరుపతి, రహమాన్ జనం సాక్షి, అత్రం భుజంగరావు, వెంకన్న అడ్వకేట్,

# ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదానికి 50 రోజులు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట దగ్గర శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్బీసీ) టన్నెల్‌లో ఫిబ్రవరి 22న ఘోర ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. టన్నెల్ పైకప్పు కూలిపోవడంతో 8 మంది కార్మికులు చిక్కుకుపోయారు. ఫిబ్రవరి 22 ఉదయం 8:30 గంటలకు టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం)తో పనులు జరుగుతుండగా ఈ ప్రమాదం జరిగింది. టన్నెల్‌లోని 14 కిలోమీటర్ల వద్ద 'షియర్ జోన్' అనే భాగంలో పైకప్పు కూలిపోయింది. ఆ సమయంలో 50 మంది కార్మికులు లోపల ఉండగా.. 42 మంది సురక్షితంగా బయటపడ్డారు. మిగిలిన 8 మంది శిథిలాల కింద చిక్కుకుపోయారు. వారిలో ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు టెక్నికల్ సిబ్బంది, నలుగురు కార్మికులు ఉన్నారు.భారత ఆర్మీ, నౌకాదళం, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి కాలరీస్, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌లు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. ఉత్తరాఖండ్ నుండి ర్యాట్ హెూల్ మైనర్స్ నిపుణులు కూడా వచ్చారు. మార్చి 9న పంజాబ్‌కు చెందిన టీబీఎం ఆపరేటర్ గుర్‌ప్రీత్ సింగ్ మృతదేహం లభ్యమైంది. మార్చి 25న ప్రాజెక్ట్ ఇంజినీర్ మనోజ్ కుమార్ మృతదేహాన్ని కూడా కనుగొన్నారు. మిగిలిన ఆరుగురి ఆచూకీ ఇంకా తెలియలేదు. ఈ ఘటన జరిగి 50 రోజులు దాటినా సహాయక చర్యల్లో పురోగతి లేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. రేవంత్ సర్కార్ నిర్లక్ష్యంతో జరిగిన ఈ ఘటన అత్యంత బాధాకరమన్నారు. ప్రమాదంలో చిక్కుకున్న వారి కుటుంబ సభ్యులు టన్నెల్ వద్ద ఎదురు చూస్తూ రోదిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండు మృతదేహాలను వెలికితీసి చేతులు దులుపుకున్నారని ప్రభుత్వంపై ఆయన విమర్శలు చేశారు. ఈ నేపత్యంలో అక్కడ పరిస్థితి ఏంటో ఓ సారి తెలుసుకుందాం.ప్రమాదం జరిగినప్పటి నుండి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, ప్రత్యేక రోబోటిక్ బృందాలు సహా అనేక ఏజెన్సీలు ఈ ప్రయత్నాల్లో పాల్గొన్నాయి. మిగిలిన ఆరుగురు కార్మికుల అవశేషాల కోసం అన్వేషణ కొనసాగుతోంది. టన్నెల్ లోపలి భయంకరరమైన పరిస్థితులు ఉన్నాయి. టీబీఎం శిథిలాలు, బురద, నీటి ఊట, తక్కువ ఆక్సిజన్ స్థాయి వంటి అనేక సవాళ్ల కారణంగా సహాయక చర్యలు చాలా కష్టంగా ఉన్నాయి. టన్నెల్‌లో ఉన్న టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) కూడా సహాయక చర్యలను మరింత క్లిష్టతరం చేసింది. తాజా సమాచారం ప్రకారం శిథిలాల తొలగింపు టన్నెల్ చివరి 50 మీటర్ల వరకు చేరుకుంది. నీటి ఊట నుండి బురదగా మారిన పరిస్థితులు అడ్డంకిగా మారకపోతే మరో రెండ్రోజుల్లో ఇది పూర్తవుతుంది అధికారులు చెబుతున్నారు. ప్రమాదం జరిగి చాలా రోజులు అయినందున మిగిలిన కార్మికులు సజీవంగా దొరికే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. వారి మృతదేహాలను వెలికితీయడంపైనే ప్రస్తుతం దృష్టి సారించినట్లు చెప్పారు. మరో వారం రోజుల్లో వారి అవశేషాలు దొరికే ఛాన్స్ ఉందని అంటున్నారు.

# కేసీఆర్ రాజకీయ గేమ్‌ప్లాన్

అభిప్రాయపడుతున్నారు. బదులుగా, సరైన సమయంలో, ప్రజల్లో అసంతృప్తి గరిష్ట స్థాయికి చేరినప్పుడు బయటకు వచ్చి మాట్లాడితే, ఆ మాటలు జనంలో బలంగా ప్రతిధ్వనిస్తాయని ఆయన నమ్ముతున్నారు. ఈ వ్యూహంతోనే ఆయన ఇప్పట్లో బహిరంగ సభలు, ర్యాలీలకు దూరంగా ఉంటున్నారు. అయితే, నిశ్శబ్దంగా ఉన్నప్పటికీ, ఆయన రాజకీయంగా నిష్క్రియంగా లేరు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో పార్టీ నాయకులతో సమావేశాలు నిర్వహిస్తూ, బీఆర్ఎస్‌ను బలోపేతం చేసే వ్యూహాలను రూపొందిస్తున్నారు. అదే సమయంలో, తనకు ఇష్టమైన వ్యవసాయాన్ని కూడా పర్యవేక్షిస్తూ సమయాన్ని గడుపుతున్నారు.

### పార్టీ ఆవిర్భావ దినం నుంచి..

ఏప్రిల్ 27వ తేదీన బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా కేసీఆర్ బహిరంగ సభలో పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంటున్నాయి. ఈ సభలో ఆయన తమ పార్టీ బలాన్ని చాటడంతో పాటు, కాంగ్రెస్ హామీల అమలులో విఫలమైన తీరును ఎత్తిచూపవచ్చు. అయితే, ఈ సభ తర్వాత ఆయన మళ్లీ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యే అవకాశం ఉందని అంటున్నారు.

### 2026 తర్వాత రీఎంట్రీ.?

కాంగ్రెస్‌కు ఇంకా 45 నెలలకు పైగా అధికారం ఉంది. ఈ సమయంలో వారు చేసే తప్పిదాలే బీఆర్ఎస్‌కు రాజకీయంగా లాభిస్తాయని కేసీఆర్ ఆలోచిస్తున్నారు. ఆయన దృష్టి 2026 లేదా అంతకు మించి ఉన్నట్లు బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అప్పటి వరకు పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడం, యువ నాయకులను ప్రోత్సహించడం, కాంగ్రెస్ బలహీనతలను జనంలోకి తీసుకెళ్లడం వంటి వ్యూహాలపై ఆయన దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

### వ్యవసాయ ప్రేమ..

కేసీఆర్‌కు రాజకీయం ఒక పని అయితే, వ్యవసాయం ఒక అభిరుచి. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో ఆయన వ్యవసాయ కార్యకలాపాలను స్వయంగా పర్యవేక్షిస్తారు. రైతు సంక్షేమం కోసం తీసుకొచ్చిన రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు ఆయన వ్యవసాయం పట్ల అభిమానానికి నిదర్శనం. ఈ విశ్రాంతి సమయంలో కూడా ఆయన తన రైతు మనసును తామరాకు మీద నీటిబొట్టులా ఉంచుకున్నారని సన్నిహితులు చెబుతున్నారు.

కేసీఆర్ ఇప్పుడు నిశ్శబ్దంగా ఉండొచ్చు, కానీ ఆయన రాజకీయ ఆటలో ఎప్పుడూ ఆచితూచి అడుగు వేస్తారు. సమయం కోసం వేచి ఉంటూ, పార్టీని బలోపేతం చేస్తూ, కాంగ్రెస్ తప్పిదాలను ఎత్తిచూపే అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. 2026 తర్వాత ఆయన రాజకీయంగా మళ్లీ యాక్టివ్ అయ్యే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్గాలు అంటున్నాయి.

# ఉగ్ర కుట్ర సరిహద్దులు దాటింది

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) 26/11 ముంబై ఉగ్ర దాడిలో తహవ్వూర్ రాణా పాత్రను నిరూపించేందుకు తగిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కోర్టు పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి అరెస్టు చేసేందుకు ప్రధాన నిందితుల్లో తహవ్వూర్ రాణా ఒకడని వెల్లడించింది. ఉగ్రదాడి కుట్ర దేశం దాటి వ్యాపించిందని పేర్కొంది. దేశ రాజధాని సహా దేశంలోని అనేక నగరాలను టార్గెట్ చేశారని దర్యాప్తు ద్వారా గుర్తించాలని కోరినట్లు ఎన్ఐఏ కోర్టు పేర్కొంది. అమెరికా నుంచి రాణాను తీసుకొచ్చిన తర్వాత 18 రోజుల కస్టడీని ఎన్ఐఏకి మంజూరు చేస్తూ ఢిల్లీ కోర్టు తీర్పునిచ్చింది. దీంతో గత శుక్రవారం తెల్లవారుజామున అతన్ని ఎన్ఐఏ ప్రధాన కార్యాలయానికి తీసుకొచ్చారు. అదనపు సెషన్స్ జడ్జి (ఎన్ఐఏ) చందర్ జిత్ సింగ్ అతనికి కస్టడీ విధించారు. ఈ కేసులో లోతుగా విచారణ చేపట్టాలని, కుట్రను బహిర్గతం చేసేందుకు రాణాను నిరంతర విచారణ అవసరమని అభిప్రాయపడ్డారు.'ఈ కేసులో ఆరోపణలు దేశ భద్రతకు సంబంధించినవని చెప్పేందుకు తగినన్ని ఆధారాలున్నాయి. రికార్డులో సమర్పించిన విషయం ప్రకారం కుట్ర భారతదేశ భౌగోళిక సరిహద్దు దాటి ప్రయాణిస్తోందని. దేశ రాజధానితో సహా భారతదేశంలోని అనేక నగరాల్లోని వివిధ ప్రదేశాల్లో బహుళ ప్రాంతాల్లో పేలుళ్లకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలోనే అసలు విషయం తెలుసుకునేందుకు, కుట్రలో ఉన్న వాస్తవాలను వెలికితీసేందుకు నిరంతర కస్టడీ విచారణ అవసరం' అని న్యాయమూర్తి ఆ ఉత్తర్వులో పేర్కొన్నట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదించింది.ఈ కేసులో అరెస్టైన మొదటి నిందితుడు రాణా కాబట్టి కోర్టు ముందు పూర్తి వాస్తవాలను సమగ్రంగా సమర్పించేందుకు ఈ విషయంలో సమగ్ర దర్యాప్తు నిర్వహించేందుకు ఎన్ఐఏకు న్యాయమైన అవకాశం ఇవ్వాలని కోర్టు పేర్కొంది. 'కుట్రలోని లోతైన అంశాలను వెలికితీసేందుకు సుదీర్ఘ విచారణకు వీలుగా అతడికి (రాణా) దీర్ఘకాలిక కస్టడీ అవసరమని భావించాం. ముంబై దాడుల్లో పన్నిన వ్యూహాలను ఇతర నగరాల్లో కూడా అమలు చేసేందుకు పూనుకున్నట్లు అనుమానిస్తున్నాం. ఇలాంటి కుట్రలు మరెక్కడైనా అమలవుతున్నాయా అని దర్యాప్తు అధికారులు పరిశీలించాల్సిన ఆవశ్యకత ఉంది' అని ఈ సందర్భంగా న్యాయమూర్తికి ఎన్ఐఏ తెలియజేసింది.కోర్టు రాణాను అడిగినప్పుడు, తన తరఫున వాదించడానికి తనకు చట్టపరమైన ప్రతినిధి ఎవరూ లేరని రాణా కోర్టుకు తెలిపారు. ఎన్ఐఏ అరెస్టుకు గల కారణాలను లిఖితపూర్వకంగా అందించినట్లు పేర్కొన్నాడు. తన తరపున వాదించేందుకు న్యాయవాదిని కేటాయించాలని అభ్యర్థించాడు. తన తరపున వాదించేందుకు నియమితులైన ఏ న్యాయవాది కూడా తన ద్వారా కీర్తిని సంపాదించాలని ప్రయత్నించకూడదని రాణా అభ్యర్థన చేశాడు. అతడి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న కోర్టు 26/11 దాడి నిందితుల గురించి మీడియాతో మాట్లాడవద్దని ప్రత్యేక న్యాయమూర్తి లీగల్ ఎయిడ్ కౌన్సిల్ (లక్స్)ను ఆదేశించారు. ప్రతి 24 గంటలకు ఒకసారి రాణాకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రతి రోజు తన న్యాయవాదిని కలవడానికి అనుమతి ఇవ్వాలని కూడా కోర్టు ఎన్ఐఏని ఆదేశించింది. 'లీగల్ సర్వీసెస్ కౌన్సెల్ వివరాలు మీడియాకు ఇప్పటికే తెలియకపోతే వాటిని బహిర్గతం చేయకూడదు' అని న్యాయమూర్తి ఆదేశించారు.

# ఓల్డ్ సిటీలో మెట్రో పనులు వేగవంతం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఓల్డ్ సిటీ ప్రజల చిరకాల స్వప్నం సాకారం కాబోతోంది. మెట్రో రైలు పరుగులు పెట్టేందుకు మార్గం సుగమం అవుతోంది. ఎంజీబీఎస్ నుండి చంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మార్గంలో మెట్రో రైలు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి విస్తరణ పనుల పురోగతిని సమీక్షించి, స్థల సేకరణ వేగంగా సాగుతోందని వెల్లడించారు.మొత్తం ఈ మార్గంలో 1100 ప్రభావిత ఆస్తులు ఉండగా, ఇప్పటి వరకు 205 ఆస్తులకు చెక్కుల పంపిణీ జరిగిందని, ఆయా ఆస్తులకు సంబంధించిన రూ. 212 కోట్ల నష్టపరిహారం ఇప్పటికే చెల్లించడం జరిగిందని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. ప్రభావిత ఆస్తుల యజమానులు స్వచ్ఛందంగా స్పందించి ప్రభుత్వం నిర్ణయించిన నష్టపరిహారాన్ని ఆమోదించి ముందుకు వచ్చి తమ ఆస్తులను మెట్రో మార్గం కోసం ఇచ్చారని ఆయన తెలిపారు. ప్రజల సహకారం లేకుండా ఈ ప్రాజెక్టు ముందుకు సాగడం కష్టమని ఆయన అన్నారు. ఈ మార్గంలో ఇరువైపులా చిక్కుముడులుగా ఉన్న కొన్ని క్లిష్టమైన విద్యుత్, టెలిఫోన్ కేబుళ్లను అత్యంత అప్రమత్తంగా తొలగించి తమ ఇంజినీరింగ్ సిబ్బంది మార్గాన్ని సుగమం చేసారని మెట్రో ఎండీ వెల్లడించారు. మెట్రో అధికారులతో పాటు, రెవిన్యూ, పోలీస్ పర్యవేక్షణలో మెట్రో మార్గం విస్తరణ పనులు చురుకుగా సాగుతున్నాయి. ఇప్పటికే రోడ్డు విస్తరణ కోసం పలు భవనాలు, కట్టడాలను కూల్చివేసి, అవశేషాలను తొలగించడం జరిగిందని చెప్పారు. ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి రోడ్డు విస్తరణ ఎంతో అవసరమని అధికారులు తెలిపారు. సున్నితమైన కట్టడాలకు ఎటువంటి ముప్పు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఎన్వీఎస్ రెడ్డి స్పష్టం చేశారు. రంజాన్ సందర్భంగా విస్తరణ పనుల వేగం కొంత తగ్గినప్పటికీ, ఇప్పుడు అవి మళ్ళీ పుంజుకుని సజావుగా సాగుతున్నాయని ఆయన తెలిపారు. పాతనగరంలోని చారిత్రాత్మక కట్టడాలకు ఎటువంటి నష్టం జరగకుండా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మెట్రో పిల్లర్ల నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు త్వరితగతిన పాతనగరం విస్తరణ పనులు పూర్తి చేసి, కేంద్ర ప్రభుత్వ అనుమతి రాగానే మెట్రో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. మెట్రో రైలు అందుబాటులోకి వస్తే పాతనగర ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని, ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. మెట్రో రైలు ప్రాజెక్టు పూర్తయితే పాతనగరం రూపురేఖలు మారుతాయని, హైదరాబాద్ నగర అభివృద్ధికి ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.

# బాణసంచా ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

సమాచారం వచ్చింది. ఆపై మరో ముగ్గురు కార్మికులు సైతం ప్రాణాలు కోల్పోవడంతో మృతుల సంఖ్య 8కి చేరింది. అగ్ని ప్రమాదంలో మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. అగ్ని ప్రమాదం ఘటనలో మృతుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. అగ్నిప్రమాదంలో మరణించిన వారికి ఒక్కొక్కరికీ రూ. 15లక్షలు చొప్పున బాధితుల కుటుంబాలకు పరిహారం అందించనున్నట్లు హెూంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అగ్నిప్రమాదం గురించి తెలుసుకున్న అనిత అక్కడికి వెళ్లి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితులంతా కాకినాడ జిల్లా సామర్లకోట వాసులుగా గుర్తించారు. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో మొత్తం 15 మంది మంది కార్మికులున్నారు. మృతులను తాతబాబు 50 ఏళ్లు, గోవింద 45 ఏళ్లు, రామలక్ష్మి 38 ఏళ్లు, నిర్మల 36 ఏళ్లు, పురం పాపా 40 ఏళ్లు, బాబు 40 ఏళ్లు, బాబురావు 56 ఏళ్లు, మనోహర్ అని గుర్తించారు.అనకాపల్లి జిల్లా కోటవురట్లలో బాణసంచా తయారీ కేంద్రంలో సంభవించిన అగ్నిప్రమాదంలో ఆరుగురు కార్మికులు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్న సమాచారం ఆందోళన కలిగించింది. ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, హెూంమంత్రి వంగలపూడి అనితతో ఫోన్‌లో మాట్లాడాను. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించాను. అగ్నిప్రమాద సమయంలో కర్మాగారంలో ఎంతమంది కార్మికులు ఉన్నారు, వారి పరిస్థితి ప్రస్తుతం ఎలా ఉందని ఆరా తీశాను. బాధిత కుటుంబాలను ఆదుకుంటాం, ధైర్యంగా ఉండాలి. ఘటనపై విచారణ చేసి నివేదించాలని అధికారులను ఆదేశించారు.అనకాపల్లి జిల్లా కోటవురట్ల దగ్గర బాణాసంచా తయారీ కేంద్రంలో చోటు చేసుకున భారీ పేలుడు ఘటనపై ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం పాలయ్యారని తెలిసి దిగ్భ్రాంతికి లోనయ్యారు. మృతుల కుటుంబాలకు పవన్ కళ్యాణ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాద ఘటన గురించి తెలియగానే రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి వంగలపూడి అనితకు ఫోన్లో మాట్లాడినట్లు తెలిపారు. బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు వివరాలు, బాధితుల పరిస్థితి గురించి తెలిపారు. అధికార యంత్రాంగం సత్వరమే స్పందించింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటుందన్నారు. బాధిత కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకొంటుందని తెలిపారు.ఇటీవల కిందట అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనకు వెళ్ళిన సమయంలో విశాఖలో భారీ పరిశ్రమలతోపాటు చిన్న, మధ్య, సూక్ష్మ పరిశ్రమల్లో పర్యావరణ సంబంధిత అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలతోపాటు భద్రతపరమైన జాగ్రత్తల గురించి చర్చించాలని భావించినట్లు తెలిపారు. కానీ అనుకోని ఘటన కారణంగా అత్యవసరంగా సింగపూర్ వెళ్లాల్సి వచ్చిందన్నారు. తదుపరి విశాఖ పర్యటనలో ఈ అంశంపై దృష్టిపెడతానని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

# 365 రోజుల్లో వందపడకల ఆసుపత్రి ప్రజలకు అంకితం చేస్తా

నుండి ప్రారంభిస్తామని లోకేశ్ వెల్లడించారు. పార్కులు, చెరువులను అభివృద్ధి చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం మొదటి పార్కును ప్రారంభించామని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో 31 కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తామని హామీ ఇచ్చానని, అందులో 17 భవనాలకు స్థలాలు గుర్తించామని, రెండింటి నిర్మాణాలు ప్రారంభించామని తెలిపారు. రానున్న 18 నెలల్లో కమ్యూనిటీ భవనాల నిర్మాణాలు పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో రోడ్ల దుస్థితిని గుర్తు చేస్తూ, ప్రస్తుతం గుంతలు పూడ్చి రోడ్లను బాగు చేస్తున్నామని చెప్పారు. పీపీపీ విధానంలో మంగళగిరి – తెనాలి ఫోర్ లైన్ రోడ్డును చేపట్టామని తెలిపారు. వరదల సమయంలో మహానాడు కాలనీలోని ఇళ్లలోకి నీరు చేరకుండా రూ.300 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు.2019 ఎన్నికల్లో ఓటమి తనలో కసిని పెంచిందని, ఐదేళ్లు కష్టపడి ప్రజల మనసు గెలుచుకుని భారీ మెజారిటీతో విజయం సాధించానని లోకేశ్ అన్నారు. నిరుపేదలకు తోపుడు బండ్లు, టిఫిన్ బండ్లు అందజేశామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని, పట్టుదల, నిబద్ధతతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. మంగళగిరి అభివృద్ధికి సంబంధించిన ప్రతి విషయంలోనూ ఎమ్మెల్యేగా తన పూర్తి సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. స్వచ్ఛ మంగళగిరి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ప్రజల సహకారంతో మంగళగిరిని నెంబర్ వన్ స్థానంలో నిలుపుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఒకే తప్పును మళ్లీ చేయవద్దు

కానీ మళ్లీ మళ్లీ మోసపోతే అది మన తప్పే. ఈసారి ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్‌ను ఓడించాలి" అని ప్రజలను హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు కష్టాల్లో కూరుకుపోయారని, హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు.

### జీహెచ్ఎంసీలో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

"ఒకే తప్పును మళ్లీ చేయకండి. జీహెచ్ఎంసీతో పాటు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తరిమికొట్టండి" అని కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రం మొత్తం చీకటిలోకి వెళ్తున్నా, రేవంత్ రెడ్డి మాత్రం ఆనందంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. "రేవంత్ పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలే అసంతృప్తిగా ఉన్నారు. ఇక ప్రజల పరిస్థితి చెప్పనవసరం లేదు. ఇది వారి వైఫల్య పాలన" అని ఆయన నిప్పులు చెరిగారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని, బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

### రాజశేఖర్ రెడ్డి కృషిని కొనియాడిన కేటీఆర్

మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ప్రజల మధ్య తిరుగుతూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కేటీఆర్ ప్రశంసించారు. "డంపింగ్ యార్డ్ వంటి కీలక సమస్యలపై పోరాడుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు. మంచి నాయకుడిని గెలిపిస్తే మార్పు సాధ్యమని ఆయన నిరూపించారు" అని కేటీఆర్ పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించడానికి శ్రమిస్తున్నారని తెలిపారు.

### కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఇదే

"ఏ ఎన్నికైనా, ఏ సందర్భమైనా, ఈసారి కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాలి. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడే పార్టీ బీఆర్ఎస్ మాత్రమే" అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తును కాపాడాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

### సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు ఘనంగా పిలుపు

పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. "ఈ నెల 27న పార్టీ 25 ఏళ్ల ప్రయాణాన్ని ఘనంగా జరుపుకుందాం. ఇది తెలుగు రాష్ట్రాల్లో రెండో ఘనత సాధించిన పార్టీగా మన గర్వం" అని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేటీఆర్ సభకు ముందు భారీ ర్యాలీ జరిగింది. కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు నేతలు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

# జానారెడ్డి ధృతరాష్ట్రుడిలా వ్యవహరిస్తున్నారు

పెట్టుకున్న ఆయన పార్టీ సీనియర్ నేతపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకే చెందిన సీనియర్ నేత జానారెడ్డి ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారని ఆరోపించారు. తనకు మంత్రి పదవి రాకుండా కొందరు అడ్డుపడుతున్నారని విమర్శలు చేశారు. తనకు అధిష్ఠానం మంత్రి పదవి ఇస్తానంటే జానారెడ్డి అడ్డుకుంటున్నారని సంచలన ఆరోపణలు చేశారు. తనకు అధిష్ఠానం మంత్రి పదవి ఇస్తానంటే పార్టీలోని కొందరు సీనియర్ నేతలకు చెమటలు పడుతున్నాయన్నారు. కోమటిరెడ్డి చేసిన ఈ కామెంట్స్ కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపుతున్నాయి. పార్టీ సీనియర్ నేతపై రాజగోపాల్ రెడ్డి కామెంట్స్ చేయటం చర్చనీయాంశంగా మారింది.కాగా, తెలంగాణ మంత్రివర్గంలో ప్రస్తుతం ఆరు పదవులు ఖాళీగా ఉన్నాయి. ఏప్రిల్ మొదటి వారంలోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని ఆశించినా, అది జరగలేదు. అయితే మంత్రి పదవి రేసులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముందు వరుసలో ఉన్నారు. మంత్రి పదవిపై కోమటిరెడ్డి ఇటీవల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు హెూంమంత్రి పదవి అంటే చాలా ఇష్టమని, ఆ పదవి వస్తే సమర్థవంతంగా పనిచేస్తానని పలుమార్లు చెప్పారు. తనకున్న అనుభవం దృష్ట్యా ఆ శాఖను సమర్థంగా నిర్వహించగలనని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. త్వరలోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని, తనకు మంత్రి పదవి వస్తుందని, పార్టీ తన సామర్థ్యాన్ని గుర్తించి తగిన పదవిని ఇస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. అయితే మంత్రి వర్గ విస్తరణపై సీనియర్ నేత జానారెడ్డి అధిష్ఠానానికి లేఖ రాశారు. పార్టీలో సీనియర్ నాయకులకు మంత్రివర్గంలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పార్టీ కోసం ఎంతో కాలంగా పనిచేస్తున్న అనుభవజ్ఞులకు అవకాశం ఇవ్వడం ద్వారా ప్రభుత్వం మరింత స్థిరంగా, సమర్థవంతంగా పనిచేయడానికి వీలుంటుందని ఆయన లేఖలో అభిప్రాయపడ్డారు. మంత్రివర్గ కూర్పులో సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకోవాలని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మంత్రి పదవుల ఎంపికలో అనుభవం, ఆయా నాయకుల సామర్థ్యాన్ని ప్రామాణికంగా తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే తాజాగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జానారెడ్డిపై సంచలన కామెంట్స్ చేశారు.

# అమరావతి భూములపై అనూహ్య నిర్ణయం

తీసుకుంది. అమరావతి కేంద్రంగా కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి. రాజధానిలో పనులు ప్రణాళికా బద్దంగా అమలు చేస్తూనే విస్తరణ పైన ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా మరో 30 వేల ఎక రాల భూ సమీకరణకు ప్రభుత్వం సిద్దం అవుతున్నట్లు తెలుస్తోంది. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు అవుటర్, ఇన్నర్ రింగ్ రోడ్లకు అనుసంధానంగా ఏర్పాటు అయ్యే ప్రాజెక్టుల కోసం భూమి అవసరమని గుర్తించారు. ఇందు కోసం కోర్ క్యాపిటల్ సమీప గ్రామాల్లో అవసరమైన ఈ 30 ఎకరాల భూ సమీకరణ ప్రక్రియ చేపట్టేందుకు సీఆర్డీఏ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అందులో భాగంగా కొత్తగా భూ సమీకరణ దిశగా కసరత్తు సాగుతోంది.దఅమరావతిలో ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనులతో పాటుగానే రెండో వైపు విస్తరణకు ప్రణా ళికలు సిద్ధం చేసుకునే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇటీవలే రూ. 31 వేల కోట్ల విలువైన పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి పనులను వివిధ ఏజెన్సీలకు సీఆర్డీఏ అప్పగించింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు కూడా పనుల ఆధారం గా విడతల వారీగా నిధుల్ని మంజూరు చేస్తున్నాయి. రాజధాని పనులు వేగం అందుకోగానే ఈ విస్తరణపై కూడా దృష్టి పెట్టాలని చంద్రబాబు ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగానే రాజధానిలో భవిష్యత్ ప్రాజెక్టుల కోసం మరో 30 వేల ఎకరాలకు పైగా భూ సమీకరణ చేసేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.తాజా ప్రణాళికల్లో భాగంగా అమరావతి ఇన్నర్ రింగు రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధా నంగా ఈ భూముల సమీకరణకు ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సమీకరణకు సంబంధించి సాధ్యాసాధ్యాలను ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేస్తోంది. మరోవైపు అమరావతి రాజధానిలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు ఏపీ ఏవియేషన్ కార్పొరేషన్ టెక్నో ఫీజిబిలిటీ నివేదికను సిద్ధం చేసేందుకు టెండర్లను ఆహ్వానించింది. ఈ నివేదికను త్వరితగతిన రూపొందించి కేంద్రానికి పంపనుంది. కేంద్ర పౌర విమానయాన శాఖ నుంచి దీనిపై గ్రీన్ సిగ్నల్ వచ్చాక ప్రభుత్వం తదుపరి కార్యాచరణ చేపట్టనుంది. భవిష్యత్ అవసరాల కోసం పూర్తి స్థాయిలో అంచనాలను సిద్దం చేసి ఒకే సారి ఎంత భూమి సమీకరణ చేయాలనే దాని పైన ప్రభుత్వం తుది నిర్ణయానికి రానుంది.

# ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

ఆమోదం తెలపగా, ఆ బిల్లుకు గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ఆమోదం తెలిపారు.సచివాలయంలో ఎస్సీ వర్గీకరణ క్యాబినెట్ సబ్ కమిటీ తాజాగా సమావేశం అయింది. ఎస్సీ వర్గీకరణ క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సబ్ కమిటీ సమావేశం జరిగింది. అనంతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ నేడు ఉదయం 11 గంటలకు మరోసారి బేటీ కానుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నేటి ఉదయం ఎస్సీ వర్గీకరణ జి.ఓ విడుదల చేస్తామని తెలిపారు. జీవో మొదటి కాపీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేస్తామని చెప్పారు. తాజాగా జరిగిన సమావేశంలో సబ్ కమిటీ వైస్ చైర్మన్, మంత్రి దామోదర్ రాజా నర్సింహ, సభ్యులు, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, ఏక సభ్య కమిషన్ చైర్మన్ శమీమ్ అక్తర్, సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, న్యాయ శాఖ కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఈ మార్చి నెలలో ఆమోదం తెలిపింది. మంత్రి దామోదర రాజనర్సింహ ప్రవేశ పెట్టిన ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఇది గొప్ప విజయం అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. మరోవైపు దశాబ్ధాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం కొనసాగుతోంది. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

1960 లోనే ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య లాంటి దళితున్ని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే.

దళితుడు మల్లికార్జున ఖర్గేను ఏఐసీసీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ నియమించింది. పంజాబ్ కేసు సుప్రీం కోర్టులో సుదీర్ఘ కాలం కొనసాగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడుగురు జడ్జిల ముందు ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సుప్రీం కోర్టులో మన వాదనలు వినిపించాం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణకు అనుకూలంగా తెలంగాణ శాసనసభలో తీర్మానం చేశాం. అందుకు అనుగుణంగా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. వన్ మెన్ కమిషన్ ను ఏర్పాటు చేసి కమిషన్ ఇచ్చిన నివేదికను ఆమోదించాం. 59 ఎస్సీ ఉపకులాలను 3 గ్రూపులుగా విభజించి 15 శాతం రిజర్వేషన్లు వారికి న్యాయం జరిగేలా పంచాం. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాల్లో ప్రాధాన్యం కల్పిస్తాం. 2026 జనగణన పూర్తి కాగానే ఎస్సీ రిజర్వేషన్లు పెంచుతామని' సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# రోజ్ వాటర్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలిస్తే..

## ప్రతి రోజూ వాడేస్తారు..!



రోజ్ వాటర్‌లో ఎన్నో ఔషద గుణాలు నిండివున్నాయి.. అందుకే దీనిని ఎక్కువగా చర్మ సంరక్షణకు ఉపయోగిస్తారు. కానీ, మీకు తెలుసా.. ఈ రోజ్ వాటర్ తాగితే కూడా అనేక అనారోగ్య సమస్యలు తగ్గిపోతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇవి ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గించడానికి సహాయపడతాయి. రోజు మనం రోజ్ వాటర్ తాగితే, శరీరానికి ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయో వివరంగా తెలుసుకుందాం.. రోజ్ వాటర్‌లో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ బి3, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగి ఉన్నాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం,రోజూ తగిన మోతాదులో రోజ్ వాటర్ తాగితే, అది మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రోజ్ వాటర్‌లో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ బి3, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగి ఉన్నాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం,రోజూ తగిన మోతాదులో రోజ్ వాటర్ తాగితే, అది మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ప్రతిరోజూ రోజ్ వాటర్ తాగడం వల్ల కడుపు జీర్ణక్రియ పరిపూర్ణ స్థితిలో ఉంటుందని అనేక పరిశోధనల్లో తేలింది. గొంతు నొప్పి ఉన్నవారు రోజ్ వాటర్‌ను తమ ఆహారంలో చేర్చుకోవటం వల్ల సమస్య త్వరగా నయమవుతుంది. ఎందుకంటే ఇందులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ప్రతిరోజూ రోజ్ వాటర్ తాగడం వల్ల కడుపు జీర్ణక్రియ పరిపూర్ణ స్థితిలో ఉంటుందని అనేక పరిశోధనల్లో తేలింది. గొంతు నొప్పి ఉన్నవారు రోజ్ వాటర్‌ను తమ ఆహారంలో చేర్చుకోవటం వల్ల సమస్య త్వరగా నయమవుతుంది. ఎందుకంటే ఇందులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి రోజ్ వాటర్ ఉత్తమ ఎంపిక. శీతాకాలంలో మన రోగనిరోధక శక్తి తరచుగా

బలహీనపడుతుంది. మీరు కూడా మీ రోగనిరోధక శక్తిని బలోపేతం

చేసుకోవాలనుకుంటే, ఖచ్చితంగా రోజ్ వాటర్ తాగాలని చెబుతున్నారు. రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి రోజ్ వాటర్ ఉత్తమ ఎంపిక. శీతాకాలంలో మన రోగనిరోధక శక్తి తరచుగా బలహీనపడుతుంది. మీరు కూడా మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవాలనుకుంటే, ఖచ్చితంగా రోజ్ వాటర్ తాగాలని చెబుతున్నారు. రోజ్ వాటర్ లో శక్తివంతమైన క్రిమినాశక లక్షణాలు ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని రక్షిస్తాయి. అలాగే ఇన్ఫెక్షన్లను తొందరగా తగ్గిస్తాయి. అందుకే రోజ్ వాటర్ ను తరచుగా వివిధ సహజ, ఔషధ చికిత్సలలో ఉపయోగిస్తారు. కండ్లకలకు తగ్గించడానికి వాడే కంటి చుక్కలలో రోజ్ వాటర్ ను ఉపయోగిస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజ్ వాటర్ లో ఉండే క్రిమినాశక, అనాల్జేసిక్

లక్షణాలు కంటి



ఉపయోగిస్తారు. కండ్లకలకు తగ్గించడానికి వాడే కంటి చుక్కలలో రోజ్ వాటర్ ను ఉపయోగిస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజ్ వాటర్ లో ఉండే క్రిమినాశక, అనాల్జేసిక్ లక్షణాలు కంటి వ్యాధులను నయం చేస్తుంది. గులాబీ రేకులు, గులాబీ నూనెలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి.

ఈ యాంటీఆక్సిడెంట్లు సంభావ్య లిపిడ్ పెరాక్సిడేషన్ నిరోధక ప్రభావాలను కలిగి ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.గులాబీ రేకులు, గులాబీ నూనెలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు సంభావ్య లిపిడ్





బలహీనపడుతుంది. మీరు కూడా మీ రోగనిరోధక శక్తిని బలోపేతం

వ్యాధులను నయం చేస్తుంది. రోజ్ వాటర్ లో శక్తివంతమైన క్రిమినాశక లక్షణాలు ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని

రక్షిస్తాయి. అలాగే ఇన్ఫెక్షన్లను తొందరగా తగ్గిస్తాయి. అందుకే రోజ్ వాటర్ ను తరచుగా వివిధ సహజ, ఔషధ చికిత్సలలో

పెరాక్సిడేషన్ నిరోధక ప్రభావాలను కలిగి ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

## బాదం పప్పుతో ప్రేమను వ్యక్తపరచండి..! ఆరోగ్యాన్ని కాపాడండి..!



ఆరోగ్యానికి బాదం పప్పు కాలిఫోర్నియా బాదం పప్పు పెట్టెతో ఈ రుచికరమైన నట్స్ అవసర మైన పోషకాలతో నిండి ఉన్నాయి. ఇవి ప్రేమ, శ్రద్ధ చూపించడానికి ఆరోగ్యకరమైన మార్గంగా ఉంటాయి.

### పోషకాలతో నిండిన బాదం

15 ముఖ్యమైన పోషకాలతో నిండి ఉండే కాలిఫోర్నియా బాదంలో సమృద్ధిగా విటమిన్ %జు%, మెగ్నీషియం, డైటరీ ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్ సహజ వనరులు ఉంటాయి. నట్స్ రాజుగా పిలువబడే బాదం గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బరువు నిర్వహణకు కూడా సహాయపడుతుంది. అంతే కాక రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బాదం ఆరోగ్యకరమైన జీవన విధానంలో సరళమైన, శక్తివంతమైన సాధనంగా నిలుస్తుంది.

### బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్

బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్ తన దినచర్యలో బాదం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ తెలిపారు. నాకు ప్రేమను చూపించడం అంటే నా ప్రియమైన వారి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం. నా కుటుంబం నేను కాలిఫోర్నియా బాదం వంటి సహజమైన ఆహారాలతో సమృద్ధిగా సమతుల్య ఆహారం తీసుకుంటాము. ఈ పోషక దట్టమైన నట్స్ చిన్నప్పటి నుండి నా ఆహారంలో ఒక భాగం. నా కుమార్తె కూడా వాటి నుండి ప్రయోజనం పొందేలా చూసుకుంటాను.

### మాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్స్ రీజనల్ హెడ్

మాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్స్ రీజనల్ హెడ్ రితికా సమాద్దార్ వాటి పోషక విలువను నొక్కి చెప్పారు. నేను ఎల్లప్పుడూ బాదం వంటి సహజమైన ఆహారాలను రోజువారీ ఆహారంలో చేర్చాలని భావిస్తాను. అవి డయాబెటిస్, అధిక కొలెస్ట్రాల్ వంటివి జీవితంలో వ్యాధులను నిర్వహించడానికి సహాయపడతాయి. కార్బోహైడ్రేట్ అధికంగా ఉండే ఆహారాల రక్తంలో చక్కెర ప్రభావాన్ని బాదం తగ్గిస్తుందని, అదేవిధంగా ఇన్సులిన్ స్థాయిలను సానుకూలంగా ప్రభావితం చేస్తుందని అధ్యయనాలు చూపిస్తున్నాయి.

### ఫిట్‌నెస్ నిపుణుడు యాస్మిన్ కరాచీవాలా

ఫిట్‌నెస్ నిపుణుడు యాస్మిన్ కరాచీవాలా కూడా బాదంను రోజువారీ చిరుతిండిగా సమర్థిస్తున్నారు. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు నిండి ఉన్నాయి. ఇవి శక్తి స్థాయిలను పెంచి కండరాల నిర్వహణకు అవసరమైన ప్రోటీన్‌ను అందిస్తాయి. ఇవి వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఖచ్చితమైన చిరుతిండిగా తీసుకుంటే మంచిది.

### న్యూట్రిషన్, వెల్నెస్ కన్సల్టెంట్

న్యూట్రిషన్, వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి వాటి బహుముఖ ప్రజ్ఞను హైలైట్ చేస్తుంది. బాదం ఆరోగ్యానికి గొప్ప బహుమతి. ఇవి గుండె ఆరోగ్యాన్ని, బరువు నిర్వహణను, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఆహారం మన మొత్తం శ్రేయస్సును ప్రభావితం చేస్తుంది కాబట్టి.. నేను ఎల్లప్పుడూ బాదంను సమతుల్య భోజన ప్రణాళికలో చేర్చాలని సిఫార్సు చేస్తాను.

### నటి శ్రియా శరణ్

నటి శ్రియా శరణ్ బాదం పట్ల తన ప్రేమను పంచుకుంది. బాదం మంచి ఆరోగ్యానికి చిహ్నం. ఇది నాకు చిరుతిండి. నేను ఎల్లప్పుడూ నాతో ఒక పెట్టెను తీసుకెళ్తాను. శక్తివంతంగా ఉండటానికి, నా బరువును నిర్వహించడానికి బాదంని తింటాను.

### చర్మ నిపుణుడు, కాస్మెటాలజిస్ట్ డాక్టర్

చర్మ నిపుణుడు, కాస్మెటాలజిస్ట్ డాక్టర్ గీతికా మిట్టల్ వాటి చర్మ సంరక్షణ ప్రయోజనాలను ఎత్తి చూపారు. బాదంలో విటమిన్ %జు%, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉన్నాయి. ఇవి వృద్ధాప్య నిరోధక లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. బాదంను రోజూ తీసుకోవటం వల్ల చర్మ ఆకృతి మెరుగుపరుతుంది. అదేవిధంగా %ఖఎ% నష్టం నుండి రక్షిస్తుంది.

### నటి వాణి భోజన్

దక్షిణ భారత నటి వాణి భోజన్ వేడుకలలో బాదంను ఖచ్చితంగా చేర్చుతానని చెప్పారు. నేను ఆరోగ్యకరమైన ట్రీట్‌లను తయారు చేయడం ద్వారా వాలెంటైన్స్ డేను ప్రత్యేకంగా చేయాలని నమ్ముతున్నాను. బాదం రుచికరమైనది, కరకరలాడేది, దాదాపు దేనితోనైనా బాగా కలిసిపోతుంది. నాకు ఇష్టమైన డెజర్ట్‌లలో ఒకటి చాక్లెట్, బాదం మిల్క్. ఇది రుచికరమైనది, పోషకమైనది కూడా.

ఆయుర్వేద నిపుణుడు మధుమిత కృష్ణన్ వాటి సంపూర్ణ ప్రయోజనాలను వివరిస్తూ ఇలా అన్నారు. ఆయుర్వేదం ఎల్లప్పుడూ మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాదంను వాడాలని చెప్పింది. ఇవి చర్మపు మెరుపును పెంచుతాయి. జీవశక్తిని మెరుగుపరుస్తాయి. ఇవి ఆలోచనాత్మకమైన బహుమతిగా నిలుస్తాయి. న్యూట్రిషనిస్ట్ డాక్టర్ రోహిణి పాటిల్ రోజువారీ ఆహారంలో వాటిని చేర్చడాన్ని సమర్థిస్తున్నట్టు తెలిపారు. నేను ఎల్లప్పుడూ నా క్లయింట్‌లకు బాదం వంటి సహజమైన ఆహారాలతో సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచిస్తాను. ICMR-NIN డైటరీ మార్గదర్శకాలు కూడా మంచి ఆరోగ్యం కోసం పోషకమైన రోజువారీ చిరుతిండిగా బాదంను గుర్తించాయి. ఈ వాలెంటైన్స్ డేలో సాధారణ బహుమతులకు మించి.. కాలిఫోర్నియా బాదం యొక్క క్యూరేటెడ్ బాక్స్‌ను ఎంచుకోండి. వాటి సంతృప్తికరమైన కరకరలాడే, సమృద్ధిగా ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు మీ ప్రత్యేకమైన వారికి ప్రేమ, శ్రద్ధ చూపించడానికి వాటిని అర్థవంతమైన మార్గంగా నిలుపుతాయి.

# పొద్దున్నే ఖాళీ కడుపుతో వీటిని తిన్నారో.. కైలాసానికి టికెట్ కన్ఫార్మ్ అయిపోద్ది!

ఉదయం ఖాళీ కడుపుతో కొన్ని ఆహారాలు తినడం ఆరోగ్యానికి హానికరమని వైద్యులు అంటున్నారు. ఎందుకంటే ఇవి శరీరానికి తీవ్రహాని కలిగిస్తాయి. సాధారణంగా ఉదయం నిద్ర లేవగానే చాలా మందికి టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. ఇది చాలా సాధారణం. కానీ వీటిని ఖాళీ కడుపుతో తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. టీ, కాఫీలలో టానిన్లు, కెఫిన్ వంటి పదార్థాలు ఉంటాయి. అవి కడుపులో ఆమ్లాల ఉత్పత్తిని పెంచుతాయి. ఇది వాపు, అల్సర్లు, గ్యాస్ట్రిక్ సమస్యలను కలిగిస్తాయి. కొంతమందికి ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల వికారం, తలనొప్పి వంటి సమస్యలు కూడా వస్తాయి. ఇది టీ లేదా కాఫీ తాగే వారికే కాదు, కొంతమంది ఉదయం నిద్రలేవగానే స్వీట్లు వంటి నూనెతో చేసిన ఆహార పదార్థాలను తీసుకుంటూ ఉంటారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఇలా ఉదయం ఖాళీ కడుపుతో ఎలాంటి ఆహారాలు తినకూడదో? ఆ వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..

### పరగడుపున స్వీట్లు తింటే ఏమవుతుంది?

సాధారణంగా చాక్లెట్, తీపి స్నాక్స్ ఖాళీ కడుపుతో తినకూడదు. వాటిలో చక్కెర అధికంగా ఉంటుంది. ఈ రకమైన పదార్థాల వినియోగం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలలో అకస్మాత్తుగా పెరుగుదలకు కారణమవుతుంది. దీనివల్ల ఇన్సులిన్ స్థాయిలు పెరుగుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ప్రమాదకరం. అంతేకాకుండా, ఖాళీ కడుపుతో చక్కెర తీసుకోవడం వల్ల కూడా బరువు పెరుగుతారు.

### పెరుగు తినడానికి ఉత్తమ సమయం ఏది?

పెరుగు ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ ఖాళీ కడుపుతో పెరుగు తినకూడదు. పెరుగులో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది. దీనివల్ల కడుపులో ఆమ్లాల ఉత్పత్తి పెరుగుతుంది. ఇది కడుపులో మంటను కూడా కలిగిస్తుంది. భోజనం తర్వాత లేదా రాత్రి పడుకునే ముందు పెరుగు తీసుకోవడం మంచిది.సాధారణంగా, ఖాళీ కడుపుతో ట్యాబ్లెట్స్ తీసుకోకూడదు. ఇవి కడుపులోని ఆమ్లంతో కలిసిపోయి కడుపు పొరను దెబ్బతీస్తాయి. దీనివల్ల అల్సర్లు, రక్తస్రావం వంటి సమస్యలు వస్తాయి. డాక్టర్ సూచించినట్లయితే కొన్ని ప్రత్యేక ట్యాబ్లెట్స్ మాత్రమే ఖాళీ కడుపుతో తీసుకోవాలి. కానీ సాధారణంగా ఆహారం తిన్న తర్వాతే ట్యాబ్లెట్స్ తీసుకోవడం మంచిది.

ఖాళీ కడుపుతో అరటిపండ్లు తినకూడదు అరటిపండ్లలో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. ఉదయం ఖాళీ కడుపుతో అరటిపండ్లు తింటే, రక్తంలో మెగ్నీషియం స్థాయి అకస్మాత్తుగా పెరుగుతుంది. దీని వల్ల గుండె దెబ్బతింటుంది. ఉదయం కాకుండా మధ్యాహ్నం భోజనం తర్వాత లేదా సాయంత్రం వేళ అరటిపండ్లు తినడం మంచిది.

### ఖాళీ కడుపుతో టమోటాలు తినడం మంచిది కాదు

టమోటాలను ఖాళీ కడుపుతో తినకూడదు. వాటిలో టానిక్ ఆమ్లం ఉంటుంది. ఇది కడుపులో స్రవించే ఆమ్లంతో కలిసిపోయి నష్టాన్ని కలిగిస్తుంది. కాబట్టి, వంటల్లో వీటిని ఇతర ఆహారాలతో కలిపి తీసుకోవడం మంచిది.

ఖాళీ కడుపుతో కారంగా ఉండే ఆహారం తినొద్దు ఖాళీ కడుపుతో కారంగా ఉండే ఆహారాలు తినడం వల్ల కడుపులో మంట, అల్సర్లు వస్తాయి. కారంగా ఉండే ఆహారాలలో ఉండే క్యాప్సైసిన్ కడుపు పొరను చికాకుపెడుతుంది. దీనివల్ల కడుపులో నొప్పి, మంట వస్తుంది.

### శీతల పానీయాలు తాగొద్దు

ఖాళీ కడుపుతో కూల్ డ్రింక్స్ తాగడం వల్ల కడుపులో గ్యాస్ సమస్యలు వస్తాయి. సాఫ్ట్ డ్రింక్స్ లో కార్బన్ డయాక్సైడ్ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల కడుపులో గ్యాస్ ఉత్పత్తి పెరుగుతుంది. దీనివల్ల కడుపులో



ఉబ్బరం, నొప్పి వస్తుంది.
ఈ కారణాలన్నింటి దృష్ట్యా ఉదయం వేళ ఆరోగ్యకరమైన ఆహారం తినడం చాలా ముఖ్యం. కాబట్టి ఇడ్లీ, దోస, పొంగల్ వంటి తేలిక పాటి ఆహారాలు తినడం ఆరోగ్యానికి మంచిది.

# 5 % రిబేట్ తో ఇంటి పన్ను ఈ నెలాఖరులోగా చెల్లించగలరు

**- మున్సిపల్ కమీషనర్ స్పందన**



జగిత్యాల జిల్లా బ్యూరో(ప్రశ్న న్యూస్) 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను జగిత్యాల పట్టణంలో 27662 అసెస్మెంట్లు ఉండగా ఇప్పటికే 2021 అసెస్మెంట్లకు సంబంధించిన పౌరులు ఎర్లీ బర్డ్ ఆఫర్ని ఉపయోగించుకొని పన్ను చెల్లింపులు చేసారని జగిత్యాల మున్సిపల్ కమీషనర్ స్పందన తెలిపారు.13 కోట్ల ఆరు లక్షల డిమాండ్ లో 86 లక్షలను నిన్నటి వరకు పురపాలక సంఘ రెవెన్యూ ఉద్యోగులు, బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లు కలెక్షన్ చేసినారని తెలిపారు. ఇంకా 16 రోజులు మాత్రమే ఉన్నందున ఈ అవకాశాన్ని పౌరులందరు సద్వినియోగం చేసుకొని పట్టణాభివృద్ధికి సహకరించాలని పురపాలక సంఘం తరపున జగిత్యాల మున్సిపల్ కమీషనర్ స్పందన తెలిపారు. ఆసక్తి కలిగి 5% రిబేట్ తో పన్ను చెల్లించాలనుకునే పౌరులు మీ వార్డు ఆఫీసర్లను సంప్రదించగలరని జగిత్యాల మున్సిపల్ కమీషనర్ స్పందన తెలిపారు.

# అగ్నిమాపక వారోత్సవాల గోడప్రతిని ఆవిష్కరించిన విప్ ఆది శ్రీనివాస్

**- అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం**

**- అగ్నిమాపక అధికారి : అనిల్ కుమార్**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాసంలో ఆదివారం "అగ్నిమాపక వారోత్సవాలు" గోడప్రతిని ఆవిష్కరించారు. అనంతరం వేములవాడ అగ్నిమాపక అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఏప్రిల్ 14 నుండి ఏప్రిల్ 20 వ తీదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, వారోత్సవాలలో భాగంగా వేములవాడ పట్టణం, పరిసర పలు ప్రాంతాలలో అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.వారి వెంట అగ్నిమాపక సిబ్బంది ఉన్నారు.

# బండపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్



వేములవాడ(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం, చందుర్తి మండలం,బండపల్లి గ్రామంలోని 2వ అంగన్వాడీ కేంద్రంలో ఆదివారం ఘనంగా పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పుట్టినరోజు వేడుకలు,గర్భిణీలకు బాలింతలకు ఐసిడిఎస్ ప్రాముఖ్యత 1000 రోజుల ప్రణాళిక పై అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు బుర్ర రేణుక మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల, గర్భవతులు, బాలింతల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు, అలాగే చేతుల శుభ్రతపై అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వజ్ర,గర్భవతులు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# ఫ్రూట్ జ్యూస్ తరహాలో టెట్రా ప్యాకెట్లలో మద్యం

**- 60, 90, 180 ఎంఎల్ ప్యాకెట్లుగా విక్రయించాలని నిర్ణయం**

**- ఇప్పటికే కర్ణాటకలో అమలు**

**- తొలుత మహబూబ్‌నగర్ జిల్లాలో విక్రయాలు**

**- ప్రభుత్వంతో మెక్‌డొవెల్స్ కంపెనీ మంతనాలు**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో త్వరలో టెట్రా ప్యాకెట్లలో మద్యం అందుబాటులోకి రాబోతోంది. ఇప్పటికే కర్ణాటకలో ఈ తరహాలో మద్యం విక్రయిస్తున్నారు. ఫ్రూట్ జ్యూస్ తరహాలో మద్యం ప్యాకెట్లను 60 ఎంఎల్, 90 ఎంఎల్, 180 ఎంఎల్ ప్యాకెట్లను అమ్మేందుకు రెడీ అవుతున్నారు. సీసాల్లో దొరుకుతున్న మద్యం కంటే టెట్రా ప్యాకెట్ల ధర తక్కువగా ఉండనుంది. ప్రస్తుతం క్వార్టర్ చీప్ లిక్కర్ ధర రూ. 120గా ఉండగా, టెట్రా ప్యాకెట్లలో అది రూ. 100కే లభించే అవకాశం ఉంది. ప్రభుత్వం ఆమోదం తెలిపిన వెంటనే టెట్రా ప్యాకెట్లలో మద్యం అందుబాటులోకి రానుంది. కర్ణాటకలో మెక్‌డొవెల్స్ నంబర్ వన్ కంపెనీ 90 శాతం టెట్రా ప్యాకెట్లలోనే మద్యం విక్రయాలు జరుపుతోంది. రాష్ట్రంలోనూ అదే తరహాలో విక్రయానికి ముందుకొచ్చింది. ఇందుకోసం ఆ కంపెనీ ప్రతినిధులు రెండుసార్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులను కలిసి టెట్రా ప్యాకెట్ల వల్ల ఖర్చు తగ్గడంతోపాటు ప్రభుత్వానికి, వినియోగదారుడు, కంపెనీకి కలిగే ప్రయోజనాలను వివరించారు. టెట్రా ప్యాకెట్లపై ప్రజల్లో స్పందన ఎలా ఉందో తెలుసుకునేందుకు తొలుత మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా ఈ టెట్రా ప్యాకెట్లను విక్రయించాలన్న చర్చ కూడా తెరపైకి వచ్చినట్టు తెలిసింది. కాగా, తెలంగాణలో మొత్తం 2,620 వైన్ షాపులు, 1,117 వరకు బార్లు ఉన్నాయి. వీటికి దేశ విదేశాలకు చెందిన 55 కంపెనీల ద్వారా మద్యం సరఫరా అవుతోంది.

## భాజపా నాయకుల ఆధ్వర్యంలో

# అంబేద్కర్ విగ్రహానికి శుద్ధి



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం భాజపా పట్టణ,మండల నాయకులు సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్,బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీదర్, బీజేపీ రాష్ట్ర నాయకులు సంటి అంజిబాబు,మాజీ పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు,పిన్నింటి హన్మండ్లు,బిల్ల కృష్ణ,కట్కం శ్రీనివాస్,రేగుల శ్రీకాంత్, మామిండ్ల లక్ష్మీరాజం,సగ్గు రాహుల్,వాసం మల్లేశం, నేరెళ్ళ సాయి,భాజపా పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు కృష్ణమోహన్ కు గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ ఘన నివాళులు



గూడూరు (ప్రశ్న న్యూస్) గూడూరు పాత్రికేయ రంగానికి మార్గదర్శకులు, సీనియర్ జర్నలిస్ట్, గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిరువెళ్ల కృష్ణమోహన్ మృతి పట్ల గూడూరు జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మరణ వార్త తెలుసుకున్న జర్నలిస్టులు భౌతిక ఖాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సాయంత్రం స్థానిక టవర్ క్లాక్ సెంటర్ వద్ద గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రింట్ మీడియా జర్నలిస్టులు కృష్ణమోహన్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి, కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ జామలుల్లా, ఉడతా శరత్ యాదవ్ లు మాట్లాడుతూ మీడియా రంగానికి గూడూరు జర్నలిస్టులకు మార్గ దర్శకులుగా పెద్ద దిక్కుగా ఉండిన కృష్ణమోహన్ మరణం తీరని లోటు అన్నారు. పేదల పక్షాన వార్తలు వ్రాస్తూ, జర్నలిజంలో నిజాయితీ, నిబద్ధతతో పనిచేసిన ఆయన సేవలు ఆదర్శనీయమైనవని కొనియాడారు. గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా తుది శ్వాస విడిచే వరకూ జర్నలిస్టుల సంక్షేమాన్ని ఆకాంక్షించాడని తెలిపారు. టామ్ టామ్ రాజు మాట్లాడుతూ.. కృష్ణమోహన్ జర్నలిస్టుగా పేదలకోసమే ప్రాధాన్యతగా నిరంతరం పనిచేశారన్నారు. అనేక ప్రత్యేక వ్యాసాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ పాత్రికేయులు మల్లవరపు మనోహర్ రెడ్డి, పి. బాలకృష్ణ, నాని, కిషోర్, శశి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింట్లో మెరిసిన ఆణిముత్యం దిలీప్ రెడ్డి

**-967 మార్కులతో సీనియర్ బైపీసిలో ప్రతిభ కనపరిచిన దిలీప్‌రెడ్డి**

**- కష్టాలను దాటుకుని సత్తా చాటాడు దిలీప్ రెడ్డి**

**-దిలీప్‌కు అధ్యాపకులు, పలువురి అభినందనలు**



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) పేద కుటుంబంలో కూడా మట్టిలో మాణిక్యాలు ఉన్నాయని నిరూపించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడు. చదవాలనే పట్టుదల ఉండాలేకాని పేదరికానికి చదువు అడ్డుకాదు. పట్టుదల ఉంటే సాధించలేనిదేమి లేదు. మనిషి జీవితంలో ఓదార్పు పట్టుదల గెలుపుకు సోపానాలని నిరూపించాడు దిలీప్ రెడ్డి. పేదరికంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతూనే .అన్న మస్తాన్ రెడ్డిపడ్డ కష్టానికి ప్రతిఫలం అందించాడు దిలీప్ రెడ్డి.నిరుపేద కుటుంబంలో జన్మించిన దిలీప్ రెడ్డి .చదువు పేదరికం..ఏది అడ్డుకాదు. కేవలం సాధించాలనే పట్టుదల ఉంటే చాలు జీవితంలో ఏద్కైనా సాధించవచ్చు అని నిరూపించాడు దిలీప్ కుమార్ రెడ్డి. ప్రస్తుత సమాజంలో విద్య ఎంత అవసరమో ప్రతి ఒక్కరికి తెలుసు .పేదరికం.ఆర్థిక ఇబ్బందులు. చిన్న వయసులోనే అన్న పడుతున్న కష్టం .కుటుంబ బాధ్యతలు.. ఇవేవి దిలీప్ రెడ్డి కు అడ్డుగా నిలవలేదు. సాధించాలనే తపన, పలువురికి ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంతో చదువులోనూ రాణించింది నిరూపించాడు. అయితే ఎంతోమంది ఆర్థిక ఇబ్బందులతో విద్యను సంగంలోనే నిలిపుదల చేస్తున్నారు. అయితే ఆ కష్టాలను అధికమిస్తూ పేద కుటుంబంలో విద్యా కుసుమం విరిసింది. నాయుడుపేట పట్టణానికి చెందిన దిలీప్‌రెడ్డి శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో బైపీసీ విభాగంలో 967 మార్కులు సాధించి నాయుడుపేటలో టౌన్‌ఫస్ట్ గా నిలిచాడు. నాయుడుపేట పట్టణానికి చెందిన సుగుణ - మునిరెడ్డి దంపతులకు అన్న మస్తాన్‌రెడ్డితో పాటు దిలీప్‌రెడ్డి రెండవ కుమారుడిగా ఉన్నాడు. పెద్ద కుమారుడు మస్తాన్‌రెడ్డి తిరుపతి పట్టణంలో న్యాయవాది కోర్సును చేస్తున్నాడు. దిలీప్‌కుమార్‌రెడ్డి పట్టణంలోని విక్రమ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్నాడు. చిన్ననాటి నుంచి విద్యపై మక్కువ పెంచుకుని అన్న మస్తాన్‌రెడ్డి సహకారంతో విద్యను కొనసాగిస్తున్నాడు. చిన్నతనం నుంచి ఎన్నో కష్టసుఖాలను ఎదుర్కొని చదవాలనే ఆశతో ఎన్నో వడిదిడుకులను ఎదుర్కొని విద్యలో రాణిస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలో పదవ తరగతిలో 499 మార్కులు సాధించాడు. గత రెండేళ్ల క్రితం తల్లి సుగుణమ్మ అనారోగ్యంతో మరణించారు. తండ్రి ఆరోగ్యం కూడా సరిగా లేకపోవడంతో కుటుంబ బాధ్యతలను అన్న మస్తాన్‌రెడ్డి తన భుజస్కంధాలపై వేసుకుని సోదరుడు మస్తాన్‌రెడ్డిని చదివిస్తున్నాడు. కష్టాలకు తలొగ్గకుండా అన్న సహకారంతో పాటు వేకువజామున పేపర్‌ను వేస్తూ దాని ద్వారా వచ్చిన నగదును తన చదువుకుని వినియోగించుకుంటూ వస్తున్నాడు మస్తాన్‌రెడ్డి. ఈ క్రమంలో శనివారం విడుదల చేసిన ఇంటర్మిడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో బైసీపీలో 1000 మార్కులకు గాను 967 మార్కులు సాధించి నాయుడుపేట టౌన్‌ఫస్ట్ గా నిలిచి అందరిచేత ప్రసంసలు అందుకుంటున్నాడు దిలీప్‌రెడ్డి. ఈ సందర్భంగా పట్టణంలోని విక్రమ్ కళాశాల ప్రాంగణంలో కళాశాల కరస్పాండెంట్ విజయబాబురెడ్డి, డైరెక్టర్ కామిరెడ్డి సుబ్బారెడ్డిలతో పాటు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా దిలీప్‌రెడ్డి మాట్లాడుతూ అన్న మస్తాన్‌రెడ్డి సహకారంతో కష్టపడి చదివి డాక్టర్‌గా పలువురికి సేవ చేయడంతో పాటు తనలాంటి వారికి తోడ్పాటు అందించేలనే లక్ష్యంతో ముందుకు అడుగులు వేస్తున్నట్లు తెలియజేశారు.

## గ్రామానికి రక్షగా.. రేపటి నుంచి

# బేతాళ స్వామి జాతర ప్రారంభం



అల్లాదుర్గం, : ఏడుపాయల వనదుర్గామాత జాతర తర్వాత అంతటి ప్రాచుర్యాన్ని పొందిన జాతర బేతాళ స్వామి జాతర. అల్లాదుర్గంలో కొలువుదీరిన బేతాళ స్వామి దేవాలయం రాష్ట్రంలోనే రెండవ ఆలయంగా ప్రసిద్ధి చెందినది. ఈ ఆలయాన్ని 4 వందల సంవత్సరాల క్రితం నిర్మించినట్లు ప్రాచుర్యంలో ఉంది. వందల ఏండ్ల క్రితం తీవ్రమైన వ్యాధులు ప్రబలి ప్రజలు మృతిచెందడంతో ప్రజలకు వ్యాధులు నయమై ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని భూత, ప్రేత, పిశాచ గణాలకు అధిపతిగా పిలువబడే బేతాళుడి విగ్రహాన్ని ప్రతిష్టించినట్లుగా వాడుకలో ఉంది. గ్రామానికి బేతాళుడు రక్షగా ఉన్నాడని ప్రతియేటా జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. వారం రోజులపాటు జాతర వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ జాతరకు జిల్లా నలుమూల నుంచే కాకుండా కర్నాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు హాజరవుతారు. స్వామిని నమ్ముకున్న భక్తులకు వారు కోరిన కోరికలు నెరవేరుతాయని ప్రగాఢ విశ్వాసం. అలా కోరికలు తీరిన వారు స్వామివారికి బోనాలు సమర్పించి తమ మొక్కులను చెల్లిస్తారు. జాతర ఉత్సవాలను వారం రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారు. 14వ తేదీన పోలేరమ్మ దేవతకు బోనాలు, 15వ తేదీన పోచమ్మ దేవతకు బోనాలు, 18వ తేదీన దుర్గమ్మ దేవతకు బోనాలు, 17వ తేదీన బేతాళ స్వామికి బోనాలు, 18న బేతాళ స్వామికి ఎడ్ల బండ్ల ఊరేగింపు, 19న భాగవతం, 20న భజనలు, 21న సాంస్కృతిక కార్యక్రమాలు, 22న పాచి బండ్ల ఊరేగింపు నిర్వహించడం జరుగుతుంది. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌర్యం కలగకుండా ఉండేందుకు నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లను చేశారు.

# తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్‌దే



**- తలసాని శ్రీనివాస్ యాదవ్**

బేగంపేట, : కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరితో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తలసాని శ్రీనివాస్ అధ్యక్షతన హైదరాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద సనత్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని ఈ నెల 27న ఘనంగా జరుపుకుందామని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు తలసాని పిలుపునిచ్చారు. 27 వ తేదీన ఉదయం 10 గంటలకు అన్ని డివిజన్లలలో తోరణాలు, జెండాలతో అత్యంత సుందరంగా అలంకరణ చేసి జెండాలను ఆవిష్కరించాలని సూచించారు. అనంతరం వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరిగే పార్టీ రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కేసీఆర్‌ను బలపర్చాలని కోరారు. 15 నెలల కాంగ్రెస్ పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని తలసాని తెలిపారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్నో సంవత్సరాల నుంచి పేదలు ఫుట్‌పాత్‌లపై చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందన్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# ఎస్ఎల్‌బీసీలో కొనసాగుతున్న

## బండరాళ్ల తొలగింపు.. సహాయక చర్యలు ముమ్మరం



అచ్చంపేట : శ్రీశైలం ఎడమగట్టు సొరంగం ( ఎస్ఎల్‌బీసీ టన్నెల్) లో సహాయక చర్యలు 51వ రోజుకు చేరుకున్నాయి. ప్రమాద స్థలం సమీపంలోని పెద్ద పెద్ద బండ రాళ్లను ఎస్కవేటర్ సహాయంతో విచ్చినం చేసి, లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి తెలిపారు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఇన్‌లెట్ 1 ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా శివశంకర్ లోతేటి మాట్లాడుతూ సి, సొరంగ ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలలో దినదినంగా పురోగతి సాధిస్తున్నట్లు వెల్లడించారు. సహాయక చర్యల్లో భాగంగా కన్వేయర్ బెల్ట్ మరమ్మతులు, వెంటిలేషన్ పొడిగింపు, మట్టి తవ్వకాలు, టీబీఎం భాగాలను కత్తిరించే పనులు, స్టీలును బయటకు తరలించే పనులు, ఊట నీటిని బయటకు పంపింగ్ చేసే పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు.ప్రమాద ప్రదేశానికి చేరుకునే మార్గాన్ని త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా, సహాయక చర్యల వేగం పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

టన్నెల్ లోపల సహాయక చర్యలు అత్యంత సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా సాగుతున్నట్లు తెలిపారు. జియోగ్రాఫికల్ సర్వే ఆఫ్ ఇండియా కు చెందిన శాస్త్రవేత్తలు, నీటిపారుదల శాఖ నిపుణులు, టన్నెల్ నిర్మాణాల్లో అనుభవం కలిగిన ఇంజినీర్లు,ఇతర సంబంధిత శాఖల నిపుణుల సూచనలు, సలహాలను అనుసరిస్తున్నామన్నారు.సమీక్ష సమావేశంలో సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్,హైడ్రాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేస్తాం

- అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యం అమ్ముకోవచ్చు
- ధాన్యం కొనుగోలుపై వదంతులను నమ్మవద్దు:కలెక్టర్ లక్ష్మీశ



ఎన్టీఆర్ జిల్లా (ప్రశ్నన్యూస్) నున్న క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్ రబీ (2024-25) సీజన్‌కు సంబంధించి ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేయడం జరుగుతుందని.. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నదాతలకు భరోసా కల్పించారు. డా. జి.లక్ష్మీశ విజయవాడ రూరల్ నున్న సమీపంలోని పోలవరం కెనాల్ బండ్ ప్రాంతాన్ని సందర్శించారు. రైతుల ధాన్యం రాశులు, బస్తాలను పరిశీలించి పౌరసరఫరాల అధికారులు, రైస్ మిల్లర్ల సమక్షంలో ధాన్యం తేమ శాతం పరిశీలనతో పాటు ధాన్యాన్ని లారీలకు ఎక్కించి, మిల్లులకు తరలించే ప్రక్రియను పరిశీలించారు. 45 లారీలకు ఇండెంట్ పెట్టడం జరిగిందని అదనంగా లారీలను ఏర్పాటుచేసి సోమవారం సాయంత్రంలోగా మొత్తం ధాన్యాన్ని తరలించే ఏర్పాట్లు చేయాలని అప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేశారు. పౌరసరఫరాలు, రెవెన్యూ, వ్యవసాయ తదితర సమన్వయ శాఖల అధికారులతో అప్పటికప్పుడే టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి రైతులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశాలు జారీచేశారు. రైతులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరకు అమ్ముకోవచ్చని సూచించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి వదంతులను నమ్మవద్దన్నారు. బుడమేరు వరదల కారణంగా ఖరీఫ్ పంటకు ఇబ్బంది ఎదురైనా ఇప్పుడు రబీలో మాత్రం చాలా మంచి దిగుబడులు వచ్చాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని.. ఆ ఆనందానికి తగిన ప్రతిఫలం సత్వరం వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## భారత సమాజాన్ని నిరంతరం నడిపిస్తున్న మహాశక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్: ఎమ్మెల్యే గళ్ళా మాధవి




గుంటూరు (ప్రశ్న న్యూస్ ) సమాజాన్ని నిరంతరం నడిపిస్తున్న మహాశక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఆయన భావాలకు మరణం లేదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. ఆదివారం గుంటూరు లాడ్జి సెంటర్ లో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖా నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ గుంటూరు గుంటూరు నగర పాలక సంస్థ సంయుక్త ఆద్వర్యంలో డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు స్థానిక డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహం, లాడ్జ సెంటర్ కూడలిలో ఘనంగా జరిగాయి. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆంధ్ర ప్రదేశ్ రాజ్య సంచాలకులు అంశుమాన్ ప్రసాద్ దాస్ రాజ్యాంగ ప్రవేశకను పాల్గొన్న అందరిచే చదివించగా, రాజ్యాంగం ప్రాధాన్యం, అంబేద్కర్ ఆశయాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ గుంటూరు డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహం, లాడ్జ్ సెంటర్ నుండి ఎం టి ఆర్ స్టేడియం వరకు జరిగిన పాదయాత్రకు గళ్ళా మాధవి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 5 కి మీ జరిగిన ఈ పాద యాత్రలో సుమారు 600 మంది పైగా పాల్గొని నినాదాలు ప్లకార్డులతో ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సర్వ శ్రేష్ఠ మైన రాజ్యాంగాన్ని భారతీయులకు అందించిన ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.

## సగర సంగం బలోపేతానికి కృషి చేస్తాం

- గ్రేటర్ హైదరాబాద్ బీసీ యువగలం అధ్యక్షులు నీరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) సగర సంగం బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి, బీఆర్ఎస్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ దినేష్ చౌదరి, గ్రేటర్ హైదరాబాద్ బీసీ యువగళం అధ్యక్షుడు నీరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధి రాయదుర్గం సగర (ఉప్పర) సంఘం కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి దినేష్ చౌదరి, నీరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సగర సంఘానికి అన్ని విధాలుగా భవిష్యత్‌లో అండగా నిలుస్తామని అన్నారు. రాయదుర్గం సగర సంఘం కార్యాలయానికి ఫర్నీచర్, పలు సామగ్రి వారు అందజేశారు. అనంతరం సగర సంఘం సభ్యుల ఆధ్వర్యంలో వారిని ఘనంగా శాలువాలు, షీల్డ్‌లు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం సగర సంఘం అధ్యక్షుడు బాలరాజు సాగర్, ఉపా ధ్యక్షుడు డిండి పరందాములు సాగర్, డిండి రాము సాగర్, ఇండ్ల నవీన్, బిల్లం శాంతన్, సాయి, వేణు, మహేష్ , రవీందర్ సాగర్, రాజశేఖర్ సాగర్, కురుమూర్తి సాగర్, మనేం సాగర్, శ్రీను సాగర్, నాగరాజు సాగర్, సగర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యి కప్పిపుచ్చడానికే గోవుల మాట

### అబద్ధాలతో వెంకన్నకు అగ్రహం తెప్పించకు
### శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్ ) కల్తీ నెయ్యి వ్యవహారాన్ని కప్పిపుచ్చడానికి గోవుల మృతి అంశాన్ని తెరమీదకు తీసుకొచ్చి తప్పుడు ప్రచారానికి వైసీపీ శ్రీకారం చుట్టిందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. టీటీడీ గోశాలలో గోమాతల మార్ఫింగ్ ఫోటోలతో రాజకీయాలు చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ప్రకటన విడుదల చేశారు. వైసీపీ హయాంలో కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ హెూదాలో ఉన్న సమయంలోనే తిరుమలలో కల్తీ నెయ్యి వ్యవహారం నడించిందని తెలిపారు. ఈ వ్యవహారం వెలుగుచూడడంతో పెద్దదుమారం చెలరేగిందన్నారు. ప్రభుత్వం సిట్ ను నియమించగా విచారణలో అసక్తికర అంశాలు వెలుగులోకి రావడంతోపాటు పలువురిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. దీంతో కరుణాకర్ రెడ్డికి గుబులు పట్టుకుందన్నారు. ఈ కల్తీ నెయ్యి వ్యవహారంలో ఎక్కడ తమ లొసుగులు బయటకు వస్తాయనే భయం పట్టుకుని తిరుమల గోశాల అంశాన్ని తెరమీదకు తీసుకొచ్చి అబద్దపు ప్రచారానికి శ్రీకారం చుట్టారని ఆరోపించారు. ఎంతో పవిత్ర పుణ్యక్షేత్రమైన టీటీడీ విషయంలో భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా కరుణాకర్ రెడ్డి అబద్ధపు ప్రచారాలతో రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని చెప్పారు. గత వైఎస్సార్సీపీ హయాంతో పోల్చుకుంటే ప్రస్తుతం తిరుమలలో అధునాతన సదుపాయాలు ఏర్పాటు చేశారన్నారు. తాను ఒక నాస్తికుడని ప్రకటించుకున్న భూమన కరుణాకర్‌రెడ్డి టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు తిరుమలలో అనేక అవినీతి, అక్రమాలు, దోపిడీలు జరిగాయని ఆరోపించారు. అందులో కల్తీ నెయ్యి వ్యవహారం కూడా ఒకటుందన్నారు. ఈ కల్తీ నెయ్యి ఉపయోగించి భక్తులకు అపవిత్రమైన వెంకన్న లడ్డులను పంపిణీ చేసిన విషయాన్ని మరచిపోయినట్లు ఆయన ఉన్నారని విమర్శించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో తిరుమలలో సాగుతున్న సమర్థవంతమైన పాలనా వ్యవహారాలు, గతంలో సాగిన అవినీతి, అక్రమాలపై జరుగుతున్న విచారణలతో కరుణాకర్ రెడ్డికి మతిపోయి ఏం మాట్లాడుతున్నారో తెలియకుండా రోజుకో అంశాన్ని తెరమీదకు తెస్తూ అసలు వ్యవహారాలను పక్కదారి పట్టించే కుట్రలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు.

ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా నిజాలు బయటకు రాకుండా ఉండవనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. అవినీతి, అక్రమాల విషయంలోనూ.. అబద్ధాలతో గోశాల గోవుల మృతిపై చేస్తున్న తప్పుడు ప్రచారాలతో వెంకన్నకు ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఇప్పటికైనా హుందా రాజకీయాలు చేయడం అలవాటు చేసుకుని దేవుడు, దేవాలయాలపై తప్పుడు ప్రచారాలతో లబ్ది పొందాలనే ప్రయత్నాలను మానుకోవాలని హితవు పలికారు

# వేములవాడ రాజన్న స్వామివారి సేవలో..ప్రముఖులు







వేములవాడ,(ప్రశ్న న్యూస్) దక్షిణ కాశీగా పేరు గాంచిన, ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ అదనపు కమీషనర్ శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి వారి కుటుంబ సమేతంగా, అలాగే ఢిల్లీ అర్బన్ డెవలప్మెంట్ డైరెక్టర్ రవీందర్ లు వేర్వేరుగా స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపం లో ఆలయ అర్చకులు వారికి వేర్వేరుగా వేదోక్త ఆశీర్వచనం చేయగా, ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ వారికి శేష వస్త్రాలు కప్పి లడ్డు ప్రసాదాలు అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ ఏఈఓ జి అశోక్ కుమార్,ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంతాచార్యులు,గొట్టం గిరి, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## మామిడిపల్లి గ్రామంలో అత్యంత వైభవోపేతంగా రథోత్సవం



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం, మామిడిపల్లి గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో స్వామివారి కళ్యాణోత్సవం సందర్భంగా ఆదివారం శ్రీ స్వామివారి రథోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. రథోత్సవం లో పరిసర గ్రామాల గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి రథోత్సవంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వెంకట ప్రసాద్ పర్యవేక్షకులు, నూగురి నరేందర్ ఇన్స్పెక్టర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

- అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని “కాంస్య విగ్రహం ఆవిష్కరణ” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ అభిమాన,ప్రజాసంఘాల నాయకులకు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు కుమ్మరి శంకర్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో రూ.13.50 లక్షల వ్యయంతో వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషితో ఏర్పాటు చేయడం జరుగుతుందని, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వేములవాడ డివిజన్ ప్రజలు, అంబేద్కర్ అభిమాన ప్రజాసంఘాల నాయకులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు దమ్మ ఆనంద్, సంటి అంజిబాబు, పెంట దుర్గాప్రసాద్, పెంట బాబు, బొడ్డు రాములు, ఆవునూరి ప్రభాకర్, గుండా థామస్, గసికంటి ప్రభాకర్, గుడిసె మనోజ్ కుమార్, కిషోర్ మూలే, జింక శ్రీధర్, సంటి మహేష్, గుండం బాలయ్య, తాళ్లపల్లి ప్రభాకర్, గుర్రం తిరుపతి, నీరేటి ప్రసాద్, జింక శ్రీనివాస్,సామర్ల ప్రతాప్, గుడిసె అరుణ్, జింక శ్రీకాంత్, చంటి బాబు, సంపత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మిట్ట రాజశేఖర, ముప్పిడి రవి జాన్డీర్ ట్రాక్టర్ ను దొంగలించారు.



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండలం పుట్టపాక గ్రామానికి చెందిన మిట్ట రాజశేఖర్,, వయస్సు: 44 సంవత్సరములు కులం: మున్నూరు కాపు అనునతడు తన యొక్క జాన్డీర్ 5045 ట్రాక్టర్ నెంబర్ %టూ22+%5066 గలదానిని పుట్టపాక గ్రామంలో రోడ్డు పక్కన గల తన షెడ్డులో పెట్టగా రాత్రి సమయంలో గుర్తుతెలియని దొంగలు తన ట్రాక్టర్ ను ట్రాక్టర్ తో పాటు ఉన్న రోటివేటర్ ను దొంగిలించుకపోయినారని తేదీ: 24-01-2025 రోజున దరఖాస్తు ఇవ్వగా అట్టి దరఖాస్తుపై దొంగతనం కేసు నమోదు చేయనైనది. కేసు నమోదు అయినప్పటి నుండి కేసు దర్యాప్తులో భాగంగా చాలా క్లూస్ ను రాబట్టి తేదీ 12-04-2025 రోజున పుట్టపాక గ్రామానికి చెందిన ముప్పిడి రమేష్ ఏ రవి,, వయస్సు: 42 సంవత్సరములు, కులం: మున్నూరు కాపు అనునతన్ని దాకమూరి ప్రసాద్ వయస్సు: 47 సంవత్సరములు, కులం రజక, గ్రామం: గంగాపురి అనువారిని విచారించగా, ముప్పిడి రమేష్ ఏ రవి అనునతడు ఆర్థిక ఇబ్బందుల వలన ఏదైనా ట్రాక్టర్ ను దొంగతనం చేయాలని ఆలోచించుకొని ఇట్టి విషయాన్ని ట్రాక్టర్ మెకానిక్ గా పనిచేస్తున్నటువంటి ప్రసాదును సంప్రదించి నేను ఎక్కడైనా ట్రాక్టర్ ను దొంగతనం చేసి తీసుకు వస్తానని అట్టిదానిని నువ్వు అమ్మి పెడితే నీకు కూడా కొన్ని డబ్బులు ఇస్తానని చెప్పగా దానికి ఆశపడి ప్రసాద్ సరే అనగా తేదీ 22-01-2025 రోజున ముప్పిడి రమేష్ ఏ రవి అనునతడు ఎవరూ లేనిది చూసి అర్ధరాత్రి ఒంటిగంట దాటిన తర్వాత ఫిర్యాది అయిన మిట్ట రాజశేఖర్ యొక్క ట్రాక్టర్ షెడ్ వద్దకు పోయి ట్రాక్టర్ లో ఉన్న తాళం చెవితో ట్రాక్టర్ ను స్టార్ట్ చేసుకొని దొంగతనం చేసి గంగాపురిలోని దాకమూరి ప్రసాద్ ఇంటికి తీసుకుపోగా ప్రసాద్ అట్టి ట్రాక్టర్ ను చూసి ఇప్పుడైతే ట్రాక్టర్ ను ఎక్కడైనా దాచిపెట్టు ఎవరైనా కొనేవారు వస్తే అమ్ముదామని రమేష్ ఏ రవితో ప్రసాద్ చెప్పగా అప్పటినుండి ట్రాక్టర్ ను దాచిపెట్టినామని, తేదీ 12-04-2025 రోజున అట్టి ట్రాక్టర్ ను ఎక్కడికైనా తీసుకుపోయి అమ్ముదామని ప్రయత్నించగా పోలీసు వారు పట్టుకున్నారని ముప్పిడి రమేష్ ఏ రవి మరియు దాకమూరి ప్రసాద్ లు వారు చేసిన ట్రాక్టర్ దొంగతనం నేరంను ఒప్పుకొనగా వారి వద్ద నుండి ట్రాక్టర్, రెండు ట్రాక్టర్ ట్రైర్లను, రోటివేటర్ ను, ట్రాక్టర్ యొక్క టాప్ ను స్వాధీనపరచుకొని ముప్పిడి రమేష్ ఏ రవిని మరియు దాకమూరి ప్రసాద్ ను అరెస్టు చేయనైనది ఈ కార్యక్రమంలో దువ్వాసి రమేష్, సురేందర్, కిరణ్ తదితరులు చాకచక్యంగా పట్టుకున్నారు వీరిని మంథని సీఐ, ఎస్సై అభినందించారు.

## కెసిఆర్ కి పెండ్లి పత్రిక ను అందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఈ నెల 20వ తేదీన తన కూతురు వివాహానికి రావాల్సిందిగా మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ని ఎర్రవెల్లి లోని ఆయన వ్యవసాయ క్షేత్రం లో కలిసి ఆహ్వాన పత్రిక నీ అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.



## అవి వదులుకోవడంతో కోట్లలో నష్టపోయిన

# సమంత..ఎందుకిలా జరిగింది..!

మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్న సమంత జీవితం ఒక్కసారిగా తలకిందులైంది. నాగ చైతన్య నుండి విడాకులు తీసుకోవడం, ఆ తర్వాత మయోసైటిస్ బారిన పడడం, సినిమాలకి దూరం కావడం జరిగింది. మయోసైటిస్ తర్వాత సమంత జీవితం కుదుపులకి లోనైంది. సినిమాలు కాస్త తగ్గించిన సమంత సోషల్ మీడియాలో సందడి చేయడం, పలు ఇంటర్వ్యూలలో ఆసక్తికర విషయాలు తెలియజేడంతో హాట్ టాపిక్‌గా మారుతూ ఉంటుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సమంత మాట్లాడుతూ.. తాను 20 ఏళ్ల వయసులో ఇండస్ట్రీలో అడుగుపెట్టినట్లుగా చెప్పుకొచ్చింది. అప్పట్లో సక్సెస్ అంటే.. ఎన్ని ప్రాజెక్ట్‌లు చేశాం. ఎన్ని యాడ్స్ చేస్తున్నాం. ఎన్ని పెద్ద బ్రాండ్స్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నామనే దానిపైనే ఉండేదన్నారు. అప్పట్లో పలు మల్టీ నేషనల్ బ్రాండ్స్‌కి కూడా అంబాసిడర్‌గా చెప్పిన సమంత.. ఉత్పత్తులను ప్రమోట్ చేసే సమయంలో ఎంతో బాధ్యతగా ఉండాలని తెలుసుకున్నానని చెప్పుకొచ్చింది.ఏడాదిలో 15 బ్రాండ్స్ వదులుకున్నానని , ఇప్పటికీ నాకు ఎన్నో ఆఫర్స్ వస్తుంటాయని, కాకపోతే అన్ని ఆఫర్లను నేను అంగీకరించనని సమంత కామెంట్లు చేశారు. వైద్యుల సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాతే తాను కొత్త బ్రాండ్స్‌కి ఓకే చెబుతానని అంటుంది. మయోసైటిస్ అనే ఆటోఇమ్యూన్ వ్యాధితో బాధపడుతూనే అప్పట్లో షూటింగ్స్ చేశానని పేర్కొంది సమంత. అది ఓ తీవ్రమైన అనుభవం.. కానీ ఇప్పుడు బలంగా ఉన్నానని చెప్పుకొచ్చారు. సమంత 'సిటడెల్: హనీ బన్నీ' తర్వాత 'రక్త్ బ్రహ్మాండ్' అనే యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. ఈ సినిమాకు రాహి అనిల్ బార్వే దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటించనున్నట్లు వెల్లడించారు. ఇక సమంత నిర్మాతగా వ్యవహరించిన 'శుభం' సినిమా త్వరలోనే విడుదల కానుంది. ఇటీవల ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకోసం ఎక్కువ సమయం కేటాయిస్తుంది సమంత. సెల్ఫ్ లవ్, మహిళా సాధికారత, వ్యక్తిగత సంరక్షణ వంటి విషయాల్లో స్పష్టమైన అభిప్రాయాలతో తన అభిరుచులకు అనుగుణంగా జీవిస్తూ ఇన్‌స్టాలో పలు సందేశాలు అందిస్తూ వస్తుంది సామ్.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హీరోయిన్ మీనాక్షి చౌదరి



టాలీవుడ్ హీరోయిన్ మీనాక్షి చౌదరి తిరుమల శ్రీవారిని దర్శించారు. వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబీకులతో వచ్చిన నటికి దేవస్థానం అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం రంగనాయక మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి.. శేషవస్త్రంతో సత్కరించి.. తీర్థ ప్రసాదాలు అందజేశారు. పలువురు భక్తులు మీనాక్షితో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపించారు.మీనాక్షి సినిమాల విషయానికి వస్తే చివరిసారిగా 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో నటించింది. అనిల్ రావిపుడి దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీలో హీరోగా విక్టరీ వెంకటేశ్, ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కీలక పాత్రలు పోషించారు. సినిమా బాక్సాఫీస్ వద్ద భారీగా కలెక్షన్ రాబట్టింది. ప్రస్తుతం నవిన్ పొలిశెట్టి హీరోగా తెరకెక్కుతున్న అనగనగా ఒక రాజు మూవీలోనూ హీరోయిన్‌గా నటిస్తున్నది.

## విక్రమ్ తనయుడితో

# ఘాటు ముద్దు..

### - అనుపమ అతడితో ప్రేమలో ఉందటూ వార్తలు!



ఒకప్పుడు పద్ధతిగా ఉండే అనుపమ.. ఇప్పుడు రూటు మార్చింది. సినిమాలలో కూడా రెచ్చిపోయి నటిస్తుంది. లిప్ లాక్‌ల విషయంలో కూడా తగ్గేదే లే అంటుంది. అయితే అనుపమకి సంబంధించిన ఓ వార్త ఇప్పుడు ఇంటర్నెట్ షేక్ చేస్తుంది. అనుపమ.. ఇప్పుడు విక్రమ్ తనయుడితో ధ్రువ్ తో డేటింగ్‌లో ఉందా అంటూ కొందరు నెట్టింట జోరుగా ప్రచారాలు చేస్తున్నారు. అందుకు కారణం ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఫోటోలో అనుపమ లాగా కనిపించే ఒక అమ్మాయి, ధ్రువ్ లాగా కనిపించే వ్యక్తిని ముద్దు పెట్టుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఇది నిజంగా అనుపమ, ధృవ్‌నేనా అని కొందరు కామెంట్ చేస్తుండాగా, మరి కొందరు ఈ ఫొటో సినిమాలోనిదని అంటున్నారు.ధ్రువ్, అనుపమ కలిసి 'బైసన్' సినిమాలో నటిస్తు న్నారు. ఈ సినిమాలో అనుపమ.. ధ్రువ్‌కి ప్రేయసిగా నటిస్తోంది. ఈ క్రమంలోనే సిని మాకి సంబంధించిన ఫొటో లీక్ అయి ఉండ వచ్చని అంటున్నారు. మరి ఈ విషయంపై అనుపమ, ధ్రువ్, మూవీ టీం కానీ ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. కాగా, అనుపమ పరమేశ్వరన్ తెలుగు చిత్ర సినిమాకు ఎంతో సుపరిచితం. తన రింగు రింగుల జుట్టుతో తెలుగు ప్రేక్షకులను మనసు దోచుకున్న ఈ మలయాళ ముద్దుగుమ్మ అ..ఆ.. సినిమాతో తెలుగు ప్రేక్షకలని ఎంతగానో ఆకట్టు కుంది. ఇక శతమానం భవతి సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకి మరింత దగ్గరైంది. ఉన్నది ఒక్కటే జిందగీ, హలో గురు ప్రేమ కోసమే, కార్తికే య2 వంటి బిగ్గెస్ట్ హిట్ చిత్రాల్లో కూడా నటించి అనుపమ మంచి పేరు సంపాదించుకుంది. ఇటీవల అవకా శాలు తగ్గడంతో కాస్త బోల్డ్‌గా నటిస్తుంది. సిద్దు జొన్న లగడ్డతో నటించిన టిల్లు స్క్వేర్ లో అను పమ రెచ్చిపోయింది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డును బ్రేక్ చేసింది. అసలు ఈ సినిమాలో హీరోయిన్ అను పమనేనా ? అనేలాఈ అమ్మడు తన అందంచందాలతో అద రగొ ట్టింది. ఏది ఏమైన ఇప్పుడు అనుపమకి సం బంధించిన పోస్ట్ నెట్టిం ట వైరల్ అవుతుంది.

## నేను దెయ్యాన్ని కాదు..

# భయపడకండి..



పానిండియా స్థాయిలో సూపర్‌స్టార్‌డమ్‌ని ఎంజాయ్ చేస్తున్నది కన్నడ భామ రష్మిక మందన్నా. ప్రస్తుతం ఆమె చేతిలో అరడజనుకు పైగా సినిమాలున్నాయి. ఆచితూచి సినిమాలను ఎంచుకుంటూ అన్నీ భాషలనూ కవర్ చేసేస్తున్నది రష్మిక. ఆమె సినిమాల జాబితాను పరిశీలిస్తే.. వాటిలో ఆసక్తికరమైన సినిమా ఒకటుంది. ఆ సినిమానే 'థామా'. రష్మిక నటిస్తున్న తొలి హారర్ కామెడీ సినిమా ఇది. ఆదిత్య సర్పోత్దార్ దర్శకుడు. దినేష్ విజన్ హారర్ ఫ్రాంచైజీ నుంచి వస్తున్న సినిమా ఇది. ఈ సినిమాలో రష్మిక పాత్ర గురించి బాలీవుడ్ మీడియాలో ఆసక్తికరమైన కథనాలు వినిపిస్తున్నాయి. ఇందులో ఆమె పాత్ర ఏ రీతిలో ఉంటుంది? ఆహార్యం ఎలా ఉంటుంది? అనే విషయాలపై చర్చలు నడుస్తున్నాయి. రష్మిక రిస్క్ తీసుకుంటుందా? అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో తన తాజా ఇంటర్వ్యూలో 'థామా'లోని తన పాత్ర గురించి మాట్లాడింది రష్మిక. 'రీసెంట్‌గా నైట్ షూట్ సన్నివేశాల్లో నటించాను. నా కెరీర్‌లో ఈ తరహా సినిమా చేయడం ప్రథమం. ఇందులో దెయ్యాన్ని నేనేనంటూ చాలామంది విడుదలకు ముందే భయపడుతున్నారు. కథనాలు కూడా వచ్చేస్తున్నాయ్. ఇందులో నేను భయపడేదాన్నే కానీ, భయపెట్టేదాన్ని కాదు.' అంటూ అందంగా నవ్వేసింది రష్మిక.

# ఆ బాధ వర్ణనాతీతం

బాలీవుడ్ నటి నుష్రత్ బరుచా తన జీవితంలో ఎదురైన చేదు అనుభవాన్ని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకున్నది. 2019లో వచ్చిన 'డ్రీమ్ గర్ల్' సినిమా ఈ బాలీవుడ్ భామకు గుర్తింపు తెచ్చిపెట్టింది. అదే టీమ్ ఆ సినిమాకి సీక్వెల్‌గా 2023లో 'డ్రీమ్‌గర్ల్ 2'ను తెరకెక్కించారు. తొలిపార్ట్‌లో నటించిన వారంతా ఈ సీక్వెల్‌లోనూ నటించారు. ఒక్క నుష్రత్ బరుచా తప్ప.ఇది తన జీవితంలో ఎదురైన చేదు అనుభవంగా ఆమె అభివర్ణించారు. దీనిపై ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ' మా టీమ్ నిర్ణయం నన్నెంతో బాధించింది. 'డ్రీమ్ గర్ల్'లో నటించిన అందర్నీ సీక్వెల్లో తీసుకున్నారు.. నన్ను తప్ప. నా బదులు అనన్య పాండేను తీసుకున్నారు. ఈ విషయాన్నే జీర్ణించుకోలేకపోయా. అలా అని నేనేం యుద్ధానికి దిగలేదు. ఎందుకంటే పోరాటం చేసినంత మాత్రాన పరిస్థితులు మారవు. ఒకవేళ నిలదీస్తే.. 'నువ్వు అవసరం లేదు' అనే సమాధానం వస్తే.. ఇక ఆ బాధ వర్ణనాతీతం.



# సాయి నగర్ బస్తి పాత కమిటీనే చెల్లుతుంది

**అధ్యక్షురాలు స్టాలిన్ (కృష్ణవేణి)**



**తార్నాక (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ పరిధిలోని సాయినగర్ లో బస్తీ కమిటీ ఒకటే కమిటీ ( సాయి నగర్ కమిటీ ) అది మొదటి వేసిన కమిటీనే చెల్లుతుందని, రెండో సారి వేసిన కమిటీ( బిజెపి కమిటీ )అది చెల్లదని సాయి నగర్ సంక్షేమ కమిటీ ప్రెసిడెంట్ స్టాలిన్ (కృష్ణవేణి) తెలిపారు. కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాళ్ళ మాటలు నమ్మవద్దని కావును పాత కమిటీ నే చెల్లుతుందని బస్తీ వాసులు అందరూ ఒప్పుకొని చెప్పడం జరిగిందన్నారు. కావున సాయి నగర్ సంక్షేమ కమిటీ తరుపున స్టాలిన్ కృష్ణవేణి (ప్రెసిడెంట్) సాయినగర్ బస్తీ వాసులకు కృతజ్ఞతలు తెలిపినారు.

# తప్పిపోయిన బాలుడిని తల్లి చెంతకు చేర్చిన తిరుపతి: వెస్ట్ పోలీస్ సిబ్బంది



**తిరుపతి (ప్రశ్న న్యూస్)** తప్పిపోయిన బాలుడను 10 నిమిషాల్లో వెతికి తల్లి చెంతకు చేర్చిన తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది. తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ కోదండరామస్వామి తెప్పోత్సవాలలో స్వామివారి పుష్కరణ వద్ద దక్షత కుమార్ 5 సంవత్సరాలు తండ్రి శంకర్ గణేష్, మిట్ట స్ట్రీట్ తిరుపతి. బాబు తప్పిపోయాడని వెస్ట్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించారు.తెప్పోత్సవాలలో స్వామివారి పుష్కరిని వద్ద బాబు తప్పిపోయాడని విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ వెంటనే వెస్ట్ సిఐ కి ఒక బృందం ఏర్పాటు చేసి బాబుని వెతకమని ఆదేశాలు జారీ చేశారు.ఎస్పీ ఆదేశాల మేరకు వెస్ట్ సీఐ మురళీమోహన్రావు వారి ఆధ్వర్యంలో రాము హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ రవికుమార్ జ్ఞాన శేఖర్ వారు ఒక బృందంగా ఏర్పడి బాబుని 10 నిమిషాల్లోనే కనిపెట్టి వాళ్ళ తల్లిదండ్రులకు చేర్చడమైంది. పది నిమిషాల వ్యవధిలోనే బాలుని కనిపెట్టిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# ప్రతి విద్యార్థిని ఉపాధ్యాయుడు తమ సొంత పిల్లల్లా భావించి విద్య నేర్పాలి: బండి రమేష్



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్ )విద్యార్థిని టీచర్ తన సొంత పిల్లల్లా భావించి విద్య నేర్పాలని తద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు.కెపిహెచ్బి కాలనీ ఫంక్షన్ హాల్ దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన సునీత మెగా స్కూలును రమేష్ కూకట్పల్లి ఏసిపి శ్రీనివాస్ రావు తో కలిసి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్యా ప్రమాణాల్లో మార్పులు వస్తున్నాయని వాటిని అందిపుచ్చుకొని విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రతినిధులు సునీత, విజయలక్ష్మీ, శివ చౌదరి, నలినీకాంత్, గోవిందు, అస్లాం ,ఫణి కుమార్, అశోక్, జ్యోతి, సంధ్య ,రజిత తదితరులు పాల్గొన్నారు

# బాణసంచా ప్రమాదంలో ఆరుగురు మృతిపై :సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

**- ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, హోంమంత్రి అనితతో ఫోన్‌లో మాట్లాడిన సీఎం**



అనకాపల్లి (ప్రశ్న న్యూస్) జిల్లా, కోటవురట్లలో బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుని ఆరుగురు కార్మికులు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, హోంమంత్రి అనితతో సీఎం ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అగ్నిప్రమాద సమయంలో కర్మాగారంలో ఎంతమంది కార్మికులు ఉన్నారని, వారి పరిస్థితి ప్రస్తుతం ఎలా ఉందని సీఎం ఆరా తీశారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని, ధైర్యంగా ఉండాలని అన్నారు. ఘటనపై విచారణ చేసి తనకు నివేదించాలని ఆదేశించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అధికారులు సీఎంకు వివరించారు. అత్యవసరమైన అన్ని రకాల వైద్య సేవలు బాధితులకు అందేలా చూడాలని, బాధితుల ఆరోగ్య పరస్థితిని తనకు ఎప్పటికప్పుడు నివేదించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# క్షతగాత్రులకు ప్రభుత్వ ఖర్చులతో వైద్యం

**- బాణాసంచా తయారీ కేంద్రం పేలుడు ఘటనలో మృతుల కుటుంబాలకు 15 లక్షలు చొప్పున ఎక్స్ గ్రేషియా**

**రాష్ట్ర హోం శాఖ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత**





అనకాపల్లి (ప్రశ్న న్యూస్) కోటవురట్ల మండలం కైలాసపట్నం గ్రామంలో బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాద సంఘటనలో మరణించిన మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం 15 లక్షల రూపాయల ఎక్సిగ్రేషియా ప్రకటించడం జరిగిందని, క్షతగాత్రులను మెరుగైన వైద్య నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి కి విశాఖపట్నం కె. జి. హెచ్. తరలించడం జరిగిందని వారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం జరిగిన ప్రమాద సంఘటన ప్రదేశాన్ని హోం మంత్రి వంగలపూడి అనిత, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, కలెక్టర్ విజయకృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ తుహిన్ సిన్హా సందర్శించారు. సంఘటన జరిగిన సమాచారం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ప్రమాద స్థలానికి చేరుకొని పేలుడుకు కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోటవురట్ల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న క్షతగాత్రులను వెంటనే విశాఖపట్నం కెజిహెచ్, నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి కి తరలించుటకు ఏర్పాట్లు చేసి, సహాయక చర్యలను పర్యవేక్షించారు. క్షతగాత్రుల బంధువులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత సంఘటన ప్రదేశాన్ని సందర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ సంఘటన చాలా దురదృష్టకరమని, దుర్ఘటనలో 8 మంది చనిపోయారని, 8 మంది గాయపడ్డారని తెలిపారు. మరణించిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. దురదృష్టకర సంఘటన పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, సహాయక చర్యలపై ఆరా తీశారని, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు ఎస్పీ

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా ఓపెన్ డ్రింకింగుపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన పోలీసు అధికారులు**

**బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై ఒక్క రోజునే 207 కేసులు నమోదు చేసిన పోలీసు అధికారులు**



విజయనగరం (ప్రశ్న న్యూస్) జనవరి 1 నుండి ఇప్పటి వరకు 1814 ఓ.డి. కేసులు, 6,275 డి.డి. కేసులు నమోదు చేసామన్న జిల్లా ఎస్పీ జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలుతప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మందుబాబులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లోమందుబాబులపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టేందుకుగాను జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, న్యూసెన్సు చేస్తూ, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై దాడులు చేయాలని, వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా లే-అవుట్లు, గ్రామశివారు ప్రాంతాల్లోను, నగర శివారు ప్రాంతాల్లోను, బహిరంగంగా మద్యం సేవించిన వారిపై పోలీసు అధికారులు,సిబ్బంది డ్రోన్స్ తో దాడులు నిర్వహించి, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న 207మంది మందుబాబులపై కేసులు నమోదు చేసారు. వాహన తనిఖీలు చేపట్టిన పోలీసు అధికారులు, సిబ్బంది రహదారి భద్రత నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులకు ఈ-చలానాలను విధించారని జిల్లా ఎస్పీ తెలిపారు. అదే విధంగా మద్యం సేవించి, వాహనాలు నడిపిన వాహనదారులపై మరో 22 కేసులు నమోదు చేసారు. జనవరి 1 నుండి ఇప్పటి వరకు మద్యం సేవించి, వాహనాలునడిపిన వారిపై 1814కేసులు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 6,275 కేసులు నమోదు చేసామని జిల్లా ఎస్పీ తెలిపారు. మద్యం సేవించి, పట్టుబడిన మందుబాబులకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దని, ప్రజాశాంతికి భంగం కలిగించవద్దని సంబంధిత పోలీసు అధికారులు కౌన్సిలింగు నిర్వహించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# విశాఖ జిల్లా నూతన సగర సేవా సంఘ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**సగర కుల అభివృద్ధే ధ్యేయంగా అందరం కలిసికట్టుగా పనిచేద్దాం**



విశాఖ (ప్రశ్న న్యూస్) జిల్లాలో జరిగిన సగర సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విశాఖ జిల్లా అధ్యక్షునిగా గుర్రాల దేవుడు ని, ప్రధాన కార్యదర్శిగా గుర్రం చిన్న సింహాచలం ని నూతన జిల్లా కమిటీ తో ప్రమాణ స్వీకారం చేయించిన జంపన వీర శ్రీనివాస్. ఈ సందర్భంగా జంపన వీర శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా విశాఖ జిల్లా నూతన సగర సంఘం కమిటీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, సగర కుల అభివృద్ధి కోసం, బిడ్డల భవిష్యత్తు కోసం ఈ కమిటీ నిస్వార్థంగా పనిచేయాలని కోరుకుంటున్నానని, జిల్లాల వారీగా అన్ని కమిటీలు పూర్తయిన తర్వాత అన్ని జిల్లాల నుంచి సగర సంఘీయులను పిలిచి విజయవాడ కేంద్రంగా అతి త్వరలోనే నిస్వార్థంగా కులం కోసం పనిచేసే ఆంధ్రప్రదేశ్ సగర సంఘం నూతన కమిటీని ఎన్నుకుందామని, దానికి మీ పూర్తి సహాయ సహకారాలు అవసరమని జంపన వీర శ్రీనివాస్ అన్నారు.

ఈ సందర్భంగా జంపన వీర శ్రీనివాస్ ని దుశ్యాలువా, పూలమాల, మెమోండంతో ఘనంగా సత్కరించిన విశాఖ జిల్లా నూతన సగర సంఘం కమిటీ ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా సంఘం అధ్యక్షులు గండికోట తాతారావు, గుర్రం నూకరాజు, ముల్కి లావు బాబు ,. చిన్న అప్పారావు, అల్లూరి సీతారామరాజు జిల్లా సగర సంగం అధ్యక్షులు నక్క రాంబాబు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నక్క పెంటయ్య, విశాఖ జిల్లా కార్యనిర్వాహణ అధికారి రమణ, సహాయ కార్యదర్శి గజ్జల రాంబాబు, కోశాధికారి నక్క లక్ష్మణరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్ శ్రీనివాస్, కన్వీనర్ బద్వేటి అప్పలకొండ, సలహాదారులు బద్దేటి గోవిందు, గుర్రాల అప్పారావు, నాగరాజు, ఎస్వీ రామయ్య, గుర్రం రమణ, ఎన్వి రమణ, పిండి గోవిందరావు, గండికోట రమణ, గుర్రం పెద్ద సింహాచలం, ద్రోణాద్రి అప్పలనాయుడు, ఆదిలక్ష్మి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# పేదల విద్య కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుంది

**- లోకేశ్ విద్యా శాఖలో తెచ్చిన సంస్కరణలకు ఇంటర్ ఫలితాలే నిదర్శనం**

**మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



ప్రకాశం (ప్రశ్న న్యూస్ )కొండపి పేదల విద్య కోసం తమ ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా కొండపి ఎస్సీ బాయ్స్ హాస్టలులో మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలు, విద్యార్థుల రూమ్ లు పరిశీలించారు. అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ పేదల విద్య కోసం మా ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ. 143 కోట్లతో సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు చేస్తున్నాం. విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం, సౌకర్యాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఇంటర్ లో ఉత్తీర్ణత శాతం పెరిగింది. లోకేశ్ విద్యా శాఖలో తెచ్చిన సంస్కరణలకు ఇంటర్ ఫలితాలే నిదర్శనం. లోకేశ్ చేతిలో రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్ సురక్షితంగా ఉందని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు.

# గోమరణాలపై అసత్య ప్రచారం అపచారం

**రాజకీయం కోసం మాట్లాడడం తగదని హితవు**

**కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే అమర్**



పలమనేరు( ప్రశ్న న్యూస్ ) తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలలోని గోమరణాలపై అసత్య ప్రచారం అపచారమని పలమనేర్ శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు లోని తన కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొన్నారు. టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు అవాస్తవమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కోట్లాదిమంది ప్రజలతోపాటు భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా అసత్య ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం వందలాదిగా గోవులు చనిపోయాయని తగిన పర్యవేక్షణ లేదని చేసిన టిటిడి పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఆయన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో శ్రీవారి విషయంలోనూ కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని, రాష్ట్రంలో అలజడి సృష్టించి ప్రశాంతతకు భంగం కలిగించడానికి ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారా అని ఆయన నిలదీశారు. ఇలాంటి వ్యాఖ్యలతో టీటీడీ ప్రతిష్టకు ఏమాత్రం భంగం వాటిల్లదని ఆరోపణలు చేసిన వారు మాత్రం అప్రతిష్ట పాలుకావడం ఖాయమని జ్యోస్యం పలికారు. ఇకనైనా ఇలాంటివి మానుకోవాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

# రికార్డు స్థాయిలో ప్రాంతీయ ఆసుపత్రిలో మోకాలు మార్పిడి ఆపరేషన్లు

**- సూపరింటెండెంట్ : డాక్టర్ పెంచలయ్య**



వేములవాడ, (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రం లో మోకాలు మార్పిడి అపరేషన్లలో వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి ప్రసిద్ధి చెందిందని వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో ఆదివారం ఇద్దరికి మోకాలు మార్పిడి ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, ఇప్పటి వరకు వేములవాడ ఏరియా ఆస్పత్రిలో రికార్డు స్థాయిలో 42 మోకాలు మార్పిడి ఆపరేషన్లు జరిగాయని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్య వెల్లడించారు.మోకాలు మార్పిడి ఆపరేషన్లు నిర్వహించిన వైద్యులు అనిల్,శశికాంత్,మత్తు వైద్యులు డాక్టర్ తిరుపతి, తదితర సిబ్బందిని సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య అభినందించారు.

# వరంగల్ భద్రకాళి ఆలయానికి మహర్దశ

## - సీఎం రేవంత్ సంచలన నిర్ణయం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలోని అతిపురాతన ఆలయాలలో వరంగల్ భద్రకాళీ ఆలయం ఒకటి. తెలంగాణను పరిపాలించిన కాకతీయులు ఈ ఆలయాన్ని నిర్మించారు. ఆనాటి నుంచి ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. అయితే ఈ ఆలయానికి ఇప్పుడు మహర్దశ పట్టింది. సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు ఈ ఆలయ అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. తమిళనాడు మధురైలోని మీనాక్షి అమ్మవారి దేవాలయం నమూనాలో అభివృద్ధి చేసేలా రూ.54 కోట్లతో ఇటీవల పనులను చేపట్టారు అధికారులు.

### - ఆలయం నలువైపులా గోపురాలు..

భద్రకాళీ ఆలయం చుట్టూ మాడవీధుల అభివృద్ధికి రూ.30 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రత్యేక రోజుల్లో అమ్మవారి ఊరేగింపు కోసం 30 అడుగుల వెడల్పుతో మాడవీధులు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఖాళీ స్థలాలను చదును చేస్తున్నారు. ఆలయం నాలుగువైపులా రాజగోపురాలు నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకు రూ.24 కోట్ల ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారు. మదురై, తంజావూరుకు చెందిన నిపుణులతో దేవాదాయ శాఖ ఇంజినీర్లు త్వరలో సమావేశమై చర్చించనున్నారు. ఇక ప్రస్తుతం ఆలయ అభివృద్ధి పనులను జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పర్యవేక్షిస్తున్నారు. అమ్మవారి విగ్రహం 9 అడుగుల పొడవు, 9 అడుగుల వెడల్పు ఉంటుంది. అమ్మవారు పశ్చిమాభిముఖంగా ఉంటుంది. సాధారణ రోజుల్లో 5 వేల మంది భక్తులు దర్శించుకోడానికి వస్తుండగా, ఏడాదికి నాలుగుసార్లు జరిగే ఉత్సవాలు, ప్రత్యేక రోజుల్లో 15 వేల మంది వరకు అమ్మవారిని దర్శించుకుంటారు. ఈ క్రమంలో ఆలయ అభివృద్ధి పనులను శరవేగంగా చేస్తున్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బీఎస్ గణేశ్‌శాస్త్రీ దాతల సహకారంతో 1948లో ఆలయాన్ని పునరుద్ధరించారు.



### - ఆలయం చరిత్ర తెలిసేలా..

క్రీస్తు శకం 1323లో కాకతీయ సామ్రాజ్యం పతనానంతరం 625 ఏళ్లు ప్రాభవం కోల్పోయిన ఆలయానికి పునర్వైభవం కల్పించేలా 1948లో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బీఎస్ గణేశ్‌శాస్త్రీ దాతల సహకారంతో పునరుద్ధరణ చేశారు. 1986లో దక్షిణ భారత ఆలయాల సంప్రదాయాలకు అనుగుణంగా ఆలయ శిఖరం, మహామండపం, సాలహారాలను నిర్మించారు. దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత భద్రకాళి ఆలయంలో అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో వరంగల్ జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అమరావతి కోసం మరో 44 వేల ఎకరాలు

## - రాజధానిలోకి 11 గ్రామాలు వచ్చే ఛాన్స్



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ వాసుల కలల రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్న ఏపీ ప్రభుత్వం ఆ దిశగా కసరత్తు జరుపుతోంది. అమరావతిని విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు సరికొత్త ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే అమరావతి కోసం మరింత భూమిని సమీకరించాలని ఆలోచనలు చేస్తోంది. అమరావతి కోసం ఇప్పటికే 33 వేల ఎకరాల భూమిని సమీకరించగా ల్యాండ్ పూలింగ్ ద్వారా మరో 44 వేల ఎకరాల అదనపు భూసమీకరణకు కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. అమరావతి చుట్టుపక్కల 11 గ్రామాలలో భూసమీకరణకు ఉన్న సాధ్యాసాధ్యాలను సీఆర్డీఏ పరిశీలిస్తున్నట్లు తెలిసింది. అమరావతిలో పలు మౌలిక వసతుల ప్రాజెక్టులను నిర్మించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. అమరావతి అంతర్జాతీయ విమానాశ్రయం, ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డు, అమరావతి రైల్వే లైన్ నిర్మాణంతో పాటుగా అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం కూడా నిర్మించే ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో దీర్ఘకాలిక భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రాజధాని చుట్టుపక్కల మరో 44 వేల ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించాలని సీఆర్డీఏ ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఆ మేరకు తుళ్లూరు, తాడికొండ. అమరావతి, మంగళగిరి మండలాలోని కొన్ని గ్రామాల్లో భూసమీకరణ చేయనున్నట్లు తెలిసింది. తుళ్లూరు మండలంలోని పెద్దపరిణి, వడ్డమాను, హరిచంద్రాపురంలో భూసమీకరణకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఈ గ్రామాల్లోని 9919 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా సమీకరించేందుకు కసరత్తు జరుగుతోంది. అలాగే అమరావతి మండలానికి సంబంధించి వైకుంఠపురం, కార్లపూడి, ఎండ్రాయి, మొత్తాడక, నిడముక్కల గ్రామాలలో 12,838 ఎకరాలను సమీకరించే ఆలోచనలో సీఆర్డీఏ ఉంది. ఇక తాడికొండ మండలంలోని తాడికొండ, కంతేరు గ్రామాలలో మరో 16,463 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా సమీకరించేందుకు సీఆర్డీఏ కసరత్తు చేస్తోంది. మంగళగిరి మండలం కాజా గ్రామంలోని 4492 ఎకరాలను కూడా సమీకరించే ఆలోచనలో ఉన్నారు. మరోవైపు అదనపు భూసమీకరణపై మరికొన్ని రోజుల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది.

### - ప్రధాని మోదీ సభలో అమరావతి త్రీడీ నమూనా

మరోవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులకు పునఃప్రారంభం చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తున్న సంగతి తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుంది. ప్రధాని సభ కోసం వెలగపూడిలోని సచివాలయం వెనుక ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. అయితే ప్రధాని మోదీ సభలో అమరావతి త్రీడీ నమూనాను ప్రదర్శించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. అసెంబ్లీ, ఐకానిక్ టవర్లు, ఇతరత్రా భవనాల 3డీ నమూనాలను ప్రదర్శించనున్నారు. ఇందుకోసం సీఆర్డీఏ టెండర్లు కూడా పిలిచింది.మరోవైపు అమరావతి నిర్మాణం కోసం రూ.31,600 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇందులో ప్రపంచ బ్యాంక్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ రూ.15వేల కోట్లు చొప్పున ఇవ్వనున్నాయి. హడ్కో రూ.15వేల కోట్లు, జర్మన్‌కు చెందిన కేఎఫ్ డబ్ల్యూ బ్యాంక్ మరో ఐదు వేల కోట్లు రుణం అందించనున్నాయి.

# చలానా కోసం ఆపితే.. ప్రాణం పోయింది

## - పోలీసులే కారణం అంటూ స్థానికుల ఆగ్రహం

### - ప్రమాదాలు కాకుండా చూడవలసిన పోలీసులే ప్రమాదాలకు కారణమవుతున్నారా.?

### - ఫుట్ పాత్, రోడ్ల కబ్జాలను వదిలేసి వాహనాల తనిఖీలు ఏమిటో.?






హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలో విషాద ఘటన చోటు చేసుకుంది. చలానా కోసం పోలీసులు ఓ బైక్‌ను ఆపడంతో ఆ తర్వాత జరిగిన ప్రమాదంలో ఆ వాహనదారుడు ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల నిర్లక్ష్యంగా కారణంగానే వ్యక్తి ప్రాణాలు పోయాయాంటూ వాహనదారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. హైదరాబాద్‌లోని బాలానగర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే చాలానా వేసేందుకు రన్నింగ్‌లో ఉన్న బైక్‌ను పోలీసులు ఆపే ప్రయత్నం చేశారు. అయితే, అతడు తప్పించుకునే ప్రయత్నంలో బైక్ అదుపుతప్పి కిందపడిపోయాడు. అదే సమయంలో అటువగా వస్తున్న బస్సు బైక్ నడుపుతున్న వ్యక్తి తలపైనుంచి వెళ్లడంతో అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడని ఇతర వాహనదారులు రోడ్డుపై ధర్నాకు దిగారు. దీంతో బాలానగర్ నుంచి నర్సాపూర్ వెళ్లే రహదారిలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

పోలీసులకు, వాహనదారులకు మధ్య కాసుపు తోపులాట జరిగింది. పోలీసుల కారణంగా వాహనదారుడు ప్రాణాలు కోల్పోయాడని ఇప్పుడు అతని కుటుంబం పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. అవసరమైతే సిగ్నల్ వద్ద ఆపవచ్చు కాదా అని నిలదీశారు. బైక్ ఆపకుండా ఫొటో తీసి చలాన్ వేయొచ్చు కదా అని అని ప్రశ్నించారు. వ్యక్తి ప్రాణం తీసుకొస్తారా.? అని నిలదీశారు. ఈ నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో ఆందోళన చేస్తున్న వాహనదారులను పోలీసులు చెదరగొట్టారు. ఇటీవల కాలంలో ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణను వదిలేసి వాహనాల తనిఖీలపై ఫుట్ పాత్, రోడ్లు కబ్జాలను వదిలేసారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే కాకుండా రోడ్ల మధ్యలో ఒక్కసారిగా వచ్చి వాహనాలను ఆపడంతో వాహనాదారులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడి ప్రాణాలు తీసుకుంటున్నారని ఇందుకు పోలీసులు ట్రాఫిక్ పోలీసులే కారణమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


# కష్టకాలంలో సహకరించిన ప్రధాని మోదీకి, పీఎంవోకు కృతజ్ఞతలు

## - సోషల్ మీడియా ద్వారా స్పందించిన పవన్ కల్యాణ్



అమరావతి (ప్రశ్న న్యూస్) సింగపూర్‌లో తన కుమారుడు మార్క్ శంకర్ సమ్మర్ క్యాంప్‌లో అగ్ని ప్రమాదం బారినపడగా, తక్షణమే స్పందించి సహాయం అందించారంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, పీఎంవోకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. సింగపూర్ అధికారులు, సింగపూర్ లోని భారత హైకమిషన్ కార్యాలయం సమన్వయంతో అందించిన సహాయం కష్ట సమయంలో ఎంతో భరోసానిచ్చిందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర గిరిజన ప్రాంతంలో 'అడవి తల్లి బాట' కార్యక్రమంలో పాల్గొని, ఎన్డీయే ప్రభుత్వం తీసుకువచ్చిన అభివృద్ధి పథకాలను ప్రారంభిస్తుండగా ఈ బాధాకరమైన వార్త తనకు అందిందని పవన్ కల్యాణ్ తెలిపారు. తన కుమారుడికి, ప్రమాదంలో చిక్కుకున్న ఇతర పిల్లలకు సకాలంలో సహాయం అందించడం ద్వారా తన కుటుంబానికి ఎంతో ధైర్యం, ఉపశమనం లభించిందని అన్నారు."ప్రత్యేకంగా బలహీన గిరిజన సమూహాల జీవితాలను మెరుగుపరచడానికి మీకున్న దార్శనిక నిబద్ధతకు అడవి తల్లి బాట నిదర్శనం. ఈ వర్గాల అవసరాలను పరిష్కరించడానికి మీరు తీసుకున్న అనేక చర్యలలో ఇది ఒకటి. వారి జీవితాలను మార్చేందుకు మీరు చేస్తున్న విస్తృత ప్రయత్నాలలో ఇది కీలకమైన భాగం. పీఎం జన్ మన్, పీఎం జీఎస్ వై, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సహాయంతో, ఈ కార్యక్రమం ద్వారా దాదాపు 1,069 కిలోమీటర్ల మేర రోడ్లను రూ.1,005 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు. ఇది 601 బలహీన గిరిజన సమూహాల ఆవాసాల్లో కనెక్టివిటీ సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ ప్రాజెక్ట్ గిరిజన ప్రాంతాల్లో రవాణాను మెరుగుపరుస్తుంది, పర్యాటకానికి మద్దతు ఇస్తుంది, సకాలంలో వైద్య సహాయం అందిస్తుంది, ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజలు ఎప్పటినుంచో ఎదుర్కొంటున్న 'డోలీ' కష్టాలకు ముగింపు పలుకుతుంది" అని ప్రధాని మోదీని కొనియాడారు. ఈ క్లిష్ట సమయంలో తన కుటుంబానికి ఎంతో ధైర్యాన్ని ఇచ్చినందుకు మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

# తజకిస్థాన్, మయన్మార్‌లలో భూకంపం




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తజికిస్థాన్‌లో ఆదివారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.4 పాయింట్లుగా నమోదైంది. ఆదివారం ఉదయం 9.54 గంటల ప్రాంతంలో భూమి కంపించడంతో జనం భయాందోళనకు గురయ్యారు. ఇళ్లల్లో నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంప కేంద్రాన్ని 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. కాగా, మయన్మార్‌లో నేడు మరోసారి భూకంపం సంభవించింది. ఇక్కడి మీక్తిలియా ప్రాంతంలో 5.5 తీవ్రతతో భూ ప్రకంపనలు వచ్చాయని అధికారులు తెలిపారు.

# పరిశోధక విద్యార్థులకు ఫెల్లోషిపులు ఇవ్వాలి

### - యూనివర్సిటీ లలో టీచింగ్, నాన్ టీచింగ్, ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలి

### - మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతిపత్రంలి లిఇచ్చిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి



ఓయూ (ప్రశ్న న్యూస్) ఉస్మానియా యూనివర్సిటీలో మహానీయుల జయంతి ఉత్సవాలలో భాగంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ని కలిసి విశ్వ విద్యాలయాలలోని పలు సమస్యలు పరిష్కరించాలని అంతేకాకుండా గత పదిహేను సంవత్సరాలుగా భర్తీకి నోచుకోకుండా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ ఉద్యోగాలను యూజీసీ నిబంధనల మేరకే భర్తీ చేయాలని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి మంత్రి ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వీటిపై త్వరలో నిర్ణయం తీసుకుంటానని మంత్రి తెలిపారు.

# నెలలో వెళ్ళిపోండి... లేదంటే అరెస్ట్ చేస్తాం

**వాషింగ్టన్ డీసీ (ప్రశ్న న్యూస్):** అమెరికాలో ఉంటున్న విదేశీయులు 30 రోజుల్లోగా దేశం విడిచి వెళ్ళిపోవాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. ట్రంప్ ప్రతిరోజూ ఏదో ఒక సంచలనాత్మక నిర్ణయం తీసుకుంటూ ప్రపంచ దేశాలను వణికిస్తున్నారు. అలాగే అమెరికాలో నివసిస్తున్న విదేశీయులను, విద్యార్థులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారు. ఇప్పటికే అనేక దేశాలపై టారిఫ్‌లు విధించి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టారు. ఇప్పుడు మరో కఠినమైన నిర్ణయం తీసు కున్నారు. ఇది అమెరికాలో ఉన్న విదేశీయులకు పెద్ద షాక్‌గా మారింది. ట్రంప్ ఆధ్వర్యంలోని యూఎస్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ విదేశీయులపై సరికొత్త నిబంధనలను ప్రకటించింది. ఈ రూల్స్ ప్రకారం, అమెరికాలో 30 రోజులకు పైగా ఉండే విదేశీయులు తప్పనిసరిగా తమ వివరాలను అధికారికంగా నమోదు చేసుకోవాలి. అలా చేయకపోతే వారికి భారీగా జరిమానాలు విధిస్తారు. అవసరమైతే అరెస్టు కూడా చేస్తామని అధికారులు హెచ్చరించారు. కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు వార్నింగ్ ఇచ్చారు.

**విదేశీయులు ఏం చేయాలి ?** ఏప్రిల్ 11 తర్వాత అమెరికాలోకి ప్రవేశించిన ప్రతి విదేశీయుడు 30 రోజుల్లోపు వేలిముద్రలు సమర్పించి, రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి. అలా చేయకపోతే రోజుకి దాదాపు 998 డాలర్ల జరిమానా విధిస్తారు. అది కూడా తప్పించుకుంటే, తెల్లారి నుంచి జరిమానా 1000 నుంచి 1500 డాలర్ల వరకు పెరిగే అవకాశం ఉంటుంది. అప్పటికీ దేశం విడిచి వెళ్లకపోతే, శిక్షలతోపాటు అమెరికా నుంచి బహిష్కరిస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో, స్వయంగా అమెరికా వీడి వెళ్లడం ఉత్తమమైన మార్గమని హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ సూచించింది. ఎలాంటి నేర చరిత్ర లేకపోతే అమెరికాలో సంపాదించుకున్న డబ్బును తీసుకొని వెళ్లవచ్చని కూడా తెలిపింది. ప్రయాణానికి టికెట్ ఖర్చు భరించలేని వారికి ప్రత్యేక రాయితీలు ఇస్తామని సోషల్ మీడియాలో అమెరికా అధికారులు వెల్లడించారు. ఈ కొత్త నిబంధనలు %ఎ-1దీ% వీసా లేదా స్టూడెంట్ వీసా లాంటి అధికారిక అనుమతులు కలిగిన వాళ్ళపై ప్రభావితం చూపించబోవని నిపుణులు చెబుతున్నారు. కానీ, అక్రమంగా లేదా అనుమతుల్లేకుండా అమెరికాలో ఉండే వారిపై మాత్రం చట్టాలను కఠినంగా అమలు చేస్తామని ట్రంప్ ప్రభుత్వం చెబుతోంది. %ఎ-1దీ% వీసా కలిగిన వారు ఉద్యోగాన్ని కోల్పోయిన తర్వాత నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా దేశం విడిచి వెళ్లకపోతే, వారిపైనా ఈ కొత్త చట్టాల ప్రభావం తప్పదని హెచ్చరిస్తున్నారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయంతో అమెరికాలోని వలసదారుల జీవితాలపై తీవ్రంగా ప్రభావితం చూపిస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588